

చెడును సహిస్తే అది మొత్తం వ్యవస్థనే
నాశానం చేస్తుంది
- జవహర్ లాల్ నెహ్రూ

REGD NO : APTEL 16144

# జనస్వరం
పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 109 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (28-08-2022) | పేజీలు : 9

## "ప్రజల పక్షాన జనసేన" ఆవిష్కరణ




- సేనాని పుట్టినరోజు సందర్భంగా మ్యాగజైన్‌ను రూపొందించిన జనస్వరం మీడియా
- ఆవిష్కరించిన జనసేన పీఏసీ సభ్యులు నాగబాబు

**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ పుట్టినరోజు సంధర్భంగా రూపొందించిన "ప్రజల పక్షాన జనసేన" మాగజైన్ ను శనివారం జనసేన నాగబాబు జూబ్లీహిల్స్ లోని కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న కొన్ని కార్యక్రమాలను జనస్వరం మీడియా పుస్తక రూపంలో ప్రచురించటం ప్రశంసనీయం అని అన్నారు. మనలో ఒకడు రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న జనస్వరం మీడియా పని తీరు భేష్ అని అన్నారు. "జనస్వరం"కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనస్వరం వ్యవస్థాపకులు నరేష్ సాకే, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, టీ టైం వ్యవస్థాపకులు తంగెళ్ళ ఉదయ భాస్కర్, జనసేన వీర మహిళా విభాగం సభ్యులు రుక్మిణీ కోట, జయకళ్యాణి, జనస్వరం టీమ్ సభ్యులు కృప, సాకే మహేంద్ర, సాయి కళ్యాణ్ పాల్గొన్నారు.

## వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్... జనసేన ఎన్నికల వ్యూహం..

- వైసీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హానికరం
- ఢిల్లీ మద్యం మాఫియాలో వైసీపీ నాయకులున్నారని కేంద్ర మంత్రే చెప్పారు
- అధికారం చూడని అన్ని వర్గాలను కలుపుకొనిపోతాం
- ముందుగా మా పార్టీలో లోపాలు సరిదిద్దుకుంటాం
- పార్టీలో ఉండి పార్టీకి హాని చేస్తే సహించం
- త్వరలో పార్టీ కోసం క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తాం.
- పార్టీలో ఏ స్థాయి వ్యక్తులు తప్పు చేసినా నిర్ధాక్షిణ్యంగా సస్పెండ్ చేస్తాం.
- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** 'వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తరఫున వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్' ఉండాలని కోరుకుంటున్నాం.. ఆ దిశగానే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ వ్యూహాలు ఉంటాయి.. అందుకోసం ఎవరితో కలవాలి.. ఏం చేయాలి.. అప్పటి పరిస్థితులను బట్టి ఆలోచిస్తాం' అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం ఇప్పటి వంకూ అధికారం చూడని అన్ని వర్గాలను కలుపుకొని అడుగులు వేస్తామన్నారు. వ్యూహాన్ని సందర్భాన్ని బట్టి చెబుతామని.. సందర్భాన్ని బట్టి వ్యూహం మారుతూ ఉంటుందని.. ఏ వ్యూహం వేసినా అంతిమ లక్ష్యం మాత్రం మాత్రం వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్. మా ముఖ్య ఉద్దేశం.. లక్ష్యం అదే అన్నారు. సోమవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ. రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "వ్యూహం అనేది చెప్పేది కాదు... కాలాన్ని, పరిస్థితిని బట్టి పరిణామ క్రమం చెందేది, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ప్రకటిస్తే టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ ప్రకటించారు. సోనియా గాంధీ ఇంటికి కుటుంబంతో వెళ్లి మరి మనస్ఫూర్తిగా కలిపిస్తానని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించాక వచ్చిన ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశారు. చివరి వరకు వ్యూహం పరిమాణ క్రమంలో ఉంటుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేస్తామని కానీ, చేయమని కానీ ఇప్పుడు చెప్పలేము. మునుముందు ఎలాంటి పరిస్థితులు వస్తాయో వాటిని బేరీజు వేసుకొని ముందుకు వెళ్తాం. ప్రధాని మోడి టీడీపీని రానివ్వరు, చంద్రబాబును కలవరు అన్నారు... మొన్న ఇద్దరు కలిశారు కదా. ఢిల్లీలో బయటపడిన మద్యం మాఫియాలో చాలా మంది వైసీపీ నాయకులు ఉన్నారని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ చెప్పారు. భవిష్యత్తులో ఏం జరుగుతుంది? ఎవరెవరూ లోపలకు వెళ్తారో ఇప్పుడే చెప్పలేం. జరుగుతున్న పరిణామల బట్టి వ్యూహం ఉంటుంది. వ్యూహం అనేది ప్రజలు గెలవడానికి వేస్తాను. రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేలా, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుంచి వలసలు ఆగేలా జనసేన పార్టీ వ్యూహం ఉంటుంది. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వం అనే మాటకు కొనసాగింపి వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్,

**జాతీయ స్థాయిలో రాష్ట్రం స్థాయి నిలపాలి**

వైసీపీ రాష్ట్రానికి హానికరం. తెలంగాణ నాయకుల చేత ఆంధ్రా నాయకులు ఛీ కొట్టించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌లో రాజధాని లేదు. అయినా ఎవ్వరికీ సిగ్గు లేదు.. పౌరుషం రాదు.. ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టాలి.. జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిని చూపించాలి. ఇప్పటికీ కొద్ది మందే అధికారం కోసం కొట్టుకుంటున్నారు. ఆ కొద్ది మంది వ్యక్తుల సమూహం వల్ల రాష్ట్రం నిష్ప్రయోజనం అయిపోయింది. నేను సగటు కుల నాయకుడిలా మాట్లాడలేను. ఆ కొద్ది మంది వారి కులాలు, వర్గాలను వాడుకుని ఉండొచ్చు. వారి వల్ల రాష్ట్రం నిష్ప్రయోజనం అయిపోయింది. వైసీపీ విముక్త అంధ్రప్రదేశ్ కోసం ఎస్సీ, ఎస్టీ వర్గాలను, ఇప్పటి వరకు అధికారం చూడని వర్గాలను, బీసీలను, బలిజ, కాపు, ఒంటరి, తెలగ కులాల దగ్గర నుంచి రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలను కలుపుకుని ముందడుగు వేయాలి.

**జనసేనలో ఉన్నది ప్రజాస్వామ్యం.. కులస్వామ్యం కాదు**

దీనిలో భాగంగా సెప్టెంబర్ నుంచి మా పార్టీ నిర్మాణంలో లోపాలు సరిదిద్దుకునే పనిని ముందుకు తీసుకువెళ్తాం. మా పార్టీ నాయకులకు ఒక్కటి చెబుతున్నాం ఉంటే సంపూర్ణంగా జనసేనలో ఉండండి. పక్కనే ఉంటూ సోషల్ మీడియాలో మాట్లాడితే ఎవ్వరిపైనైనా చర్యలు తీసుకుంటామని సమావేశంలో బలంగా చెప్పాం. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తాం. ఐదు నుంచి ఏడుగురు సభ్యులతో నా అధ్యక్షతనే ఆ కమిటీ ఏర్పాటు చేస్తానని చెప్పాను. 2009లో కూడా డబ్బు తీసుకున్నారని చాలా మందిపై అపవాదులు ఉన్నాయి. అలాంటి పరిస్థితులు జనన్నకు వస్తే.. అది నా దృష్టికి వస్తే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానని సమావేశంలో చెప్పాము. మేము ఆంధ్రప్రదేశ్ బాగు కోసం వచ్చాం. సొంత పార్టీలో ఎవరు తప్పు చేసినా నిర్ధాక్షణ్యంగా పార్టీలో నుంచి వెళ్లిపోమని చెబుతున్నాం. బయటి శత్రువుని కొట్టడం నాకు తేలిక. ఆ శత్రువు బయటికి కనిపిస్తాడు. పక్కనే ఉండే అనుకూల శత్రువుతో కష్టం. ఇష్టం ఉంటేనే జనసేనతో నడవమని చెప్పాము. పెద్ద పెద్ద నాయకులు ఎవరూ లేకుండానే ఏడు శాతం ఓటు సాధించాం. పార్టీ నడపలేరని అపవాదుని మూటకట్టుకుని కూడా ఇక్కడి వరకు పార్టీని తీసుకువచ్చాను. రాజకీయ **వివరాలు 4 లో ...**

## భవిష్యత్తు పోరాటాలకు బలమైన బాటలు

- ప్రజా సమస్యలపై పోరాటమే ప్రధాన అజెండా
- పార్టీ ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్తు కార్యాచరణ
- నాలుగు తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం
- మీడియా సమావేశంలో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్రంలో ప్రజా సమస్యలు... వాటి పరిష్కారానికి జనసేన పార్టీ భవిష్యత్తుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించామని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు మొదలైన పీఏసీ సమావేశం సుదీర్ఘంగా నాలుగున్నర గంటలపాటు సాగిందని వెల్లడించారు. ఈ సమావేశం నాలుగు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. సోమవారం మంగళగిరి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పీఏసీ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. **వివరాలు 4 లో ...**



# రాజకీయాల్లో క్రౌడ్ ఫండింగ్ రాజ్యమేలాలి..!

## ఎడిటోరియల్

**- జనభాగస్వామ్యం పెరిగితేనే జవసత్వాలు**
**- అదే రాజకీయ అవినీతికి విరుగుడు**
**- ప్రక్షాళనకూ ఇదే నాంది**

వ్యక్తికి వ్యక్తికి మధ్య జరిగే లావాదేవీలు ఎప్పుడూ ఒకరి ప్రయోజనం కోసం మరొకరు అన్నట్లు ఉంటాయి. ఒక సిద్ధాంతం కోసం భావజాలాన్ని నమ్మి ఒక సమూహం మొత్తం ముందుకు వెళ్తే అది పెను మార్పునకు నాంది పలుకుతుంది.

రాజకీయాల్లో ఇలాంటి గొప్ప లక్ష్యం సాధించడం కోసం ముందుకు వెళ్లే క్రమంలో క్రౌడ్ ఫండింగ్ అనేది అందరినీ కలిపి ఉంచే ఒక ఆర్థిక మంత్రం.

క్రౌడ్ ఫండింగ్ ద్వారా పార్టీలో బలమైన భావజాలాన్ని, బాధ్యతనూ ప్రతి ఒక్కరూ పంచుకునే అవకాశం ఉంటుంది. పార్టీకి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తూ, జవసత్వాలను అందిస్తూ, సుదీర్ఘ ప్రయాణంలో తోడున్నామని చాటి చెప్పే ప్రక్రియ క్రౌడ్ ఫండింగ్. ఏ రాజకీయ పార్టీ అయినా విరాళాలు సేకరించడం చాలా సాధారణం. అయితే జనం నుంచి విరాళాలను సేకరించి పార్టీ కోసం వినియోగించడం అరుదు. కొన్ని సంపన్న దేశాల్లో ఈ విధానం ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ భారతదేశంలో మాత్రం రాజకీయ పార్టీ కార్యకలాపాల కోసం ప్రజలు డబ్బులు వెచ్చించడం చాలా అరుదు అని చెప్పొచ్చు. 35 నుంచి 45 శాతం మేర పేదరికం ఉండే భారతదేశంలో రాజకీయ పార్టీల కోసం కష్టార్జితాన్ని ఇవ్వడం అంతగా కనిపించదు. వివిధ రంగాల్లో క్రౌడ్ ఫండింగ్ అనేది భాగస్వామ్య ప్రక్రియ. మన దేశంలో సేవా కార్యక్రమాల్లో ఎక్కువగా క్రౌడ్ ఫండింగ్ ప్రక్రియ కనిపిస్తుంది. రాజకీయాల్లో మాత్రం ఈ ట్రెండ్ దేశంలో కొత్త. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో చేపట్టిన క్రౌడ్ ఫండింగ్ కు విపరీతమైన జనాదరణ లభించడం, తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో అఖండ మెజారిటీ సాధించి గద్దెనెక్కడం చరిత్రలో నిలిచిపోయింది.

రాజకీయ పార్టీలో క్రౌడ్ ఫండింగ్ అంటే కేవలం కార్యకర్తలు, పార్టీకి సంబంధించిన వ్యక్తుల నుంచి విరాళాలను తీసుకోవడం కాదు. కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక వర్గ పెద్దల నుంచి భారీ ఎత్తున విరాళాలు సేకరించడం అసలే కాదు. ఒక పార్టీ నమ్మిన సిద్ధాంతాన్ని తమ ఉమ్మడి సిద్ధాంతంగా సాధారణ ప్రజలు భావించి, ఆ పార్టీ మనుగడ కోసం వారు కూడా భాగస్వాములు కావడమే క్రౌడ్ ఫండింగ్. ఆ సిద్ధాంతాన్ని కచ్చితంగా భవిష్యత్తులో ఆచరణలోకి తీసుకు వస్తుందని బలంగా నమ్మి, పార్టీ నిర్వహణ నిమిత్తం తమ వంతుగా ఆర్థిక సహాయం చేయడమే దీనిలో కీలకమైన ప్రక్రియ.

1960 దశకంలో భారతదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా రాజగోపాలాచారి స్థాపించిన స్వతంత్ర పార్టీ, బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాతినిధ్యం వహించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వంటి పార్టీలు క్రౌడ్ ఫండింగ్‌పై దృష్టి పెట్టాయి. అయితే అప్పట్లో అవి అనుకున్నంత మేర విజయం సాధించలేకపోయాయి.

మళ్ళీ 80వ దశకం చివర్లో ఇలాంటి ప్రయత్నం భారతదేశ రాజకీయాల్లో జరిగినా ప్రజలు మాత్రం క్రౌడ్ ఫండింగ్ విషయంలో అంతగా ముందుకు రాలేదు.

క్రౌడ్ ఫండింగ్ వల్ల రాజకీయ పార్టీ నిర్వహణ భారం తగ్గుతుంది. కచ్చితంగా సుదీర్ఘ ప్రయాణం కోసం వచ్చిన పార్టీకి ఇది ఎంతగానో ఉపయోగకరం. ఒక సమూహం తాలూకా వ్యక్తిగత సొమ్ము పోగు చేయడం సులువైన పని. దీంతో పాటు ఒక్కరి పైనే పడే ప్రత్యేకమైన ఆర్థిక భారం కూడా తగ్గుతుంది. ఇది పార్టీలో క్రమశిక్షణకు కూడా ఉపయోగపడుతుంది.

ఒక రాజకీయ పార్టీకి వచ్చే క్రౌడ్ ఫండింగ్ వల్ల ఆ పార్టీ బలం, భావజాలం ఎంతగా ప్రజల్లో ఉన్నాయో అర్థం అవుతుంది. ఖర్చు చేసే ప్రతి రూపాయికి పారదర్శకమైన లెక్కలు చూపించడం వల్ల మరింత బలం చేకూరుతుంది.

మనకోసం పనిచేసే నాయకుడికి క్రౌడ్ ఫండింగ్ ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. అధికారంలోకి వచ్చినప్పుడు సిద్ధాంతాన్ని బలంగా ఆచరణలో పెట్టడానికి కూడా క్రౌడ్ ఫండింగ్ అనేది చాలా అవసరం. అలా కాకుంటే గతంలో పెట్టిన ఖర్చులను భర్తీ చేసుకునే ప్రక్రియలోనే నాయకులు ఉండిపోతారు.

జన విరాళాలు కచ్చితంగా అందర్నీ ఐక్యమత్యంగా ఉంచేవి. ఎవరి పరిధిలో వారు పార్టీ నిర్వహణ కోసం ఇచ్చే విరాళాలు ఒక రకమైన భావోద్వేగం తో ముడిపడి ఉంటాయి. కొత్త వ్యక్తులు సైతం పార్టీకి అసోసియేట్ అయ్యే అవకాశం ఉంటుంది.

కనీసం 10 రూపాయలు దగ్గర నుంచి విరాళాలు ఇచ్చే వెసులుబాటు కల్పించడం ద్వారా పేదలు, దిగువ మధ్యతరగతి వారు సైతం పార్టీకి ఆనందంతో తమకు తోచిన సహాయం చేస్తారు. దీని వల్ల పార్టీ మరింత ప్రజా బాహుళ్యంలోకి వెళ్తుంది.

అమెరికా వంటి అగ్రరాజ్యంలో ఉండే రిపబ్లికన్, డెమోక్రాట్లు సైతం క్రౌడ్ ఫండింగ్ తో రాజకీయాలు చేస్తుంటారు. ఎన్నికల ప్రచార వేళ వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఆన్లైన్ వేదికగా క్రౌడ్ ఫండింగ్ నిధులు సేకరించడం అమెరికాలో చాలా సాధారణ విషయం. ఆయా పార్టీలకు పెద్ద ఎత్తున క్రౌడ్ ఫండింగ్ నిధులు వస్తుంటాయి. వీటిని ఎన్నికల ఖర్చు కింద ఆయా పార్టీల అభ్యర్థులు స్వీకరించి జాగ్రత్తగా ఖర్చు పెడతారు. అలాగే వివిధ రకాల సభల నిర్వహణకు, భోజనాల ఏర్పాట్లకు, ఇతర ఏర్పాట్లకు సంబంధించి కూడా క్రౌడ్ ఫండింగ్ అనేది అమెరికాలోని రాజకీయ పార్టీల్లో తరచూ జరుగుతుంది. దీనికి భారీగా అమెరికన్ ప్రజలు స్పందిస్తారు. (2016లో అమెరికాలో జరిగిన ఎన్నికల్లో ఆయా పార్టీలు దాదాపు 6.5 బిలియన్ డాలర్లు క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించినట్లు అంతర్జాతీయ పత్రికలు చెబుతున్నాయి)

గ్రేట్ బ్రిటన్ లోనూ ఇదే తరహా ఫండింగ్ కలెక్ట్ చేసే సంప్రదాయం ఉంది. కంజర్వేటివ్, లేబర్ పార్టీల మద్దతు దారులు, ప్రజలు కూడా స్వచ్ఛందంగా క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళాలు ఇస్తుంటారు. వీటిని ఆయా పార్టీలు ఎన్నికల్లో ఖర్చు పెట్టుకుంటాయి. ఇది ఆయా పార్టీల్లోని కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది.

క్రౌడ్ ఫండింగ్ విధానం వల్ల పార్టీని పూర్తి స్థాయిలో భుజాన వేసుకొని ముందుకు నడిపిస్తున్న వారికి ఆర్థిక భారం నుంచి కాస్త ఉపశమనం లభిస్తుంది. అప్పుడు కచ్చితంగా పూర్తి స్థాయిలో పార్టీ మీద అధినేతకు ఫోకస్ ఉంటుంది. దేశంలోని ప్రాంతీయ పార్టీలకు ఇది ఎంతో ఉపయోగం. పార్టీ కార్యకలాపాల మీద పూర్తి స్థాయిలో అధ్యక్షులు దృష్టి నిలిపేందుకు ఇది పనికొస్తుంది.

ఇప్పటి వరకు దేశంలో మెడికల్ క్రౌడ్ ఫండింగ్ విధానం బాగా ప్రాచుర్యం పొందింది. దేశ, విదేశాల నుంచి విరాళాల సమీకరణకు మిలాప్, కెట్టో, ఇంపాక్ట్ గురు వంటి సంస్థలు దేశంలో సేవలందిస్తు న్నాయి. వీరి వార్షిక టర్నోవర్ ఏడాదికి రూ. 25 వేల కోట్ల పైబడి ఉంది.

కోవిడ్ వేళ కొన్ని సంస్థలు.. ఆక్సిజన్ సిలిండర్లు ఇచ్చేందుకు, కోవిడ్ కేర్ కేంద్రాల ఏర్పాటుకు, పీపీఈ కిట్లు అందించేందుకు, కోవిడ్ బాధిత కుటుంబాలకు సాయం చేసేందుకు ఇలా విభిన్న అవసరాలకు కూడా క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సమీకరించాయి. కోవిడ్ సమయంలో వచ్చిన క్రౌడ్ ఫండింగ్ విలువ రూ.60 వేల కోట్లుగా అంచనా.

ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ పార్టీ నిర్వహణ భారంగా మారింది. ఏదైనా కార్యక్రమం జరిగే సమయంలో వేదిక ఏర్పాటు దగ్గర నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకు ఆర్థిక భారం అనుకున్న దానికంటే రెండు, మూడు రెట్లు పెరుగుతోంది. దీని వల్ల ఒక కార్యక్రమం తర్వాత మరో కార్యక్రమం కోసం ఆర్థిక వనరులు సమీకరించుకునే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

రాజకీయ పార్టీలకు క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళం ఇస్తే దానికి సంబంధించి ఆదాయపన్ను మినహాయింపు ఉంటుంది. అంటే ఇచ్చే విరాళాలకు సంబంధించి రిటర్న్స్ లో దీనిని చూపించుకోవచ్చు. ఇది మధ్య తరగతి వారికి ఎంతో ప్రయోజనం.

ప్రతి రాజకీయ పార్టీకి వివిధ రూపాలలో విరాళాలు వస్తూ ఉంటాయి. కార్పొరేట్ వర్గాలు, సామాజిక వర్గాలు, పారిశ్రామికవేత్తలు, వివిధ రకాల సంస్థల నుంచి ప్రతి పార్టీకి ఏటా కోట్ల రూపాయల విరాళాలు అందుతాయి. అయితే ఆయా వ్యక్తులు, సంస్థలు విరాళం ఇచ్చిన పార్టీ నుంచి ప్రయోజనం ఆశించడం సహజం. ఇది రాజకీయ అవినీతికి కారణం అవుతోంది. (భారత దేశంలో కార్పొరేట్ రాజకీయ అవినీతి కారణంగా జాతీయ వనరులు ధ్వంసం అవుతున్నట్లు ఇటీవల ఓ సర్వేలో తేలింది)

కొన్ని పార్టీలకు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా రహస్య విరాళాలు పెరుగుతాయి. పేరు చెప్పడానికి ఇష్టపడని వ్యక్తుల నుంచి విరాళాల సేకరణ అధికమవుతుంది. అధికార పార్టీ బ్యాలెన్స్ షీట్లు ఎక్కువ మొత్తంలో ఇవి చూపుతుంటాయి. ఎన్నికల సంఘం వద్ద నమోదైన వివరాల్లో చాలావరకు పారదర్శకత లోపిస్తుంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే ప్రతి రూపాయి మీద జవాబు దారితనం, పారదర్శకత అవసరం. (ఇటీవల భారత ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం గుర్తు తెలియని విరాళాలు ఎక్కువగా వచ్చిన పార్టీల్లో దేశంలోనే రెండో స్థానం ఆంధ్రప్రదేశ్ లో ఫ్యాన్ వేగంతో అధికారం దక్కించుకున్న పార్టీదే కావడం గమనార్హం)

పారిశ్రామికవేత్తలు లేదా కార్పొరేట్ కంపెనీలు ఒక పార్టీకి విరాళం ఇచ్చినప్పుడు వారికి అవసరమైన పనులను అధికారంలోకి వచ్చాక తమదైన రీతిలో చేయించుకోవడం వల్ల విలువైన సహజ సంపద, ప్రజా సంపద పక్కదారి పట్టడానికి ఆస్కారం ఉంటుంది. దీనిని నిలువరించాలంటే కచ్చితంగా ప్రజల భాగస్వామ్యం అవసరం.

కొన్ని యూరోపియన్ దేశాల్లో ఎన్నికల ఖర్చులకు ఆయా దేశాల బడ్జెట్ నుంచి ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తారు. ఆ నిధులను మాత్రమే వారు ఎన్నికల ఖర్చుల కింద చూపించాల్సి ఉంటుంది. దీనివల్ల ఆయా పార్టీలకు రాజకీయంగా పెద్దగా ఆర్థిక ఇబ్బందులు ఉండవు. భారతదేశ రాజకీయాల విషయానికి వస్తే రాజకీయ పార్టీల నిర్వహణ పూర్తిగా ఆయా పార్టీల విరాళాల మీదనో, కొన్ని సంస్థలు, వ్యక్తుల ప్రాపకం మీదనో ఆధారపడక తప్పని పరిస్థితి నెలకొంది. ఒక పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటే, దాని ద్వారా భవిష్యత్తులో లబ్ధి పొందాలి అని భావించి విరాళాలు ఇచ్చే వారితోనే భారతదేశపు రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ పద్ధతిలో మార్పునకు క్రౌడ్ ఫండింగ్ ను ఒక నివారణ మార్గంగా చూడొచ్చు.

Source : janasenaparty



# ఆపద్బాంధవుడు, అనిర్వచనీయ సేవాతత్పరుడు జై చిరంజీవుడు మెగాస్టార్ చిరంజీవి

**- చిరంజీవి జన్మదిన సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి**

**- జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న**



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా మనసావాచా కర్మణా అనురాగపూర్వక శుభాకాంక్షలు గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నానని నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న తెలిపారు. మండల కేంద్రంలోని ఒక నిరుపేద కుటుంబానికి పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. చిరంజీవి జీవితం తెరిచిన పుస్తకం అని, ఆయన ఇంతవాడు అంతవాడైన విషయం చెప్పాలా, ఆయన సాధించిన విజయాలు గురించి చెప్పాలా, ఆయన సినిమాల్లో సాధించిన రికార్డుల గురించి చెప్పాలా, ఆయన అధిరోహించిన పదవుల గురించి చెప్పాలా, ఆయన కీర్తిప్రతిష్టల గురించి చెప్పాలా, ఆయన సేవాతత్పరత గురించి చెప్పాలా, ఇవన్నీ తెలుగు వారందరితోపాటు యావత్ భారత దేశమంతటికి సర్వ విదితమే అని కొనియాడారు. దోసిట సంపాదిస్తే గుప్పెడు దానం చేయాలనే ఆయన జీవన విధానాన్ని ఎంత పొగిడినా తక్కువే అని, చమటను ధారగా పోసి సంపాదించిన సొమ్ము నుంచి ఎందరికో సహాయం చేశారని ప్రశంసించారు. పేదరికంతో బాధపడుతున్నా, అనారోగ్యంతో ఆసుపత్రి పాలైనా లేదా చదువులకు దూరమైన వారి గురించి ఎవరి ద్వారా తెలిసినా తక్షణం స్పందించి సాయం చేసే సహృదయ మానవతావాది చిరంజీవి. కోవిడ్ సమయంలో పనులు లేక సినీ కార్మికులు ఆకలితో అలమటించకుండా ఆయన చూపిన దాతృత్వం, బ్లడ్ బ్యాంక్ స్థాపించి లక్షలాది మందితో ఏర్పరచుకున్న రక్త సంబంధం, వేలాది గుప్త దానాలు, ఇలా ఒకటి రెండు కాదు, ఇటీవల ప్రకటించిన ఉచిత ఆసుపత్రి స్థాపన వరకూ చేస్తున్న కార్యక్రమాలు ఆయనలోని మానవతామూర్తిని తెలియచేస్తాయని ఆయన సేవలను స్తుతించారు. అన్నిటికన్నా మిన్న ఆయనలోని ఒదిగి ఉండే లక్షణం, తాను కలవబోయే వ్యక్తి ప్రతి నమస్కారం కూడా చేయలేని కుసంస్కారి అయినప్పటికీ తను చేతులెత్తి నమస్కరించే సంస్కారం చిరంజీవి సొంతం అని కొనియాడారు. వయసు తారతమ్యాలు, వర్గ వైరుధ్యాలు, కులమతాలకు అతీతంగా అందరినీ అక్కున చేర్చుకొనే విశాల హృదయుడు, ఆపన్న హస్తం చిరంజీవి. అటువంటి సుగుణాలున్న చిరంజీవికి అభిమానులు కావడం మా పూర్వ జన్మ సుకృతం ఫలం అని తెలిపారు. ఈ శుభ దినం సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, నిండు నూరేళ్ళు చిరాయువుగా వర్ధిల్లాలని ఆ భగవంతుణ్ణి ప్రార్ధిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, లోకేష్, సాయి, మండల బూత్ కన్వినర్ అన్నామలై, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్యదర్శి నవీన్, జనసైనికులు పాల్గొన్నారు.

## జనంతో - జనసేనతో పేదలకు భరోసా



**ఆమదాలవలస, (జనస్వరం) :** పది రోజులు నుంచి సాగుతున్న ఆముదాలవలస నియోజకవర్గం ప్రజా సమస్యలపై 10వ రోజు జనంతో – జనసేన కార్యక్రమంలో జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరావు, సిక్కోలు విక్రమ్ (ఎంపీటీసీ) ఆధ్వర్యంలో ఆముదాలవలస నియోజకవర్గం, వైకుంటాపురం గ్రామంలో చాలా సమస్యలు గుర్తించారు. అందులో కన్నీళ్లు తెప్పించే సంఘటన ఏంటి అంటే ఆశిరయ్య అనే వ్యక్తికి నివాసమ ఉండడానికి ఇల్లు లేదు. అతను ఇల్లు లేక బాత్రూంలో పడుకుంటున్నారు. జనసేన పార్టీ దీన్ని గుర్తించి త్వరలో ప్రభుత్వం స్పందించకపోతే పార్టీ తరపున కావాల్సిన సరుకులు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు.

## ఆచంట నియోజకవర్గంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**ఆచంట, (జనస్వరం) :** ఆచంట నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో డా పద్మభూషన్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వల్లూరు పెచ్చేట్టి వారి పాలెం ప్రభుత్వ పాఠశాలలో బాల బాలికలకు డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు, స్వీట్స్, బిస్కెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పగో జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చిరంజీవి అతి సామాన్యమైన కుటుంబం నుండి వచ్చి ఈ రోజు సినీ ప్రపంచానికి రారాజుగా, సేవా అనే పదానికి మహారాజుగా, అన్ని తరాల యువతకు యువరాజుగా వెలుగొందు



తున్నారని, ముఖ్యంగా చిరంజీవికి బాల బాలికలు అంటే అత్యంత ప్రేమ అని అందువలనే ఆయన పుట్టినరోజు వేడుకలు బాల బాలికల మధ్య జరుపుతున్నామని, బాల బాలికలందరు కూడా బాగా చదువుకుని ప్రతీ ఒక్కరూ కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఉమ్మడి పగో జిల్లా ఉపాధ్యక్షులు వెంగళ దాసు దానయ్య, జనసేన నాయకులు తోట ఆదినారాయణ, కడిమి ఉమా మహేశ్వర స్వామి, ఏడిద కాసు, మెగా ఫ్యామిలీ అభిమానులు పంపన శ్రీను, వెంకటేశ్వరావు, చిటకన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ నటుడు మెగాస్టార్ చిరంజీవి

**- మెగాస్టార్ చిరంజీవికి భారతరత్న ఇవ్వాలని జనసేన నాయకులు డిమాండ్**

**- జిల్లా చిరంజీవి యువత అండ్ అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు**

**- చిరంజీవి పుట్టినరోజు సందర్బంగా నడక పోటీలను నిర్వహించిన అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్**

**- విజయనగరం జిల్లా జనసేన నాయకులు**



**విజయనగరం, (జనస్వరం) :** మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీనటులు, మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్బంగా జిల్లా చిరంజీవి యువత అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సామాజిక భవనంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) ఘనంగా నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు ఉదయాన్నే చిరంజీవి గోత్రనామాలతో శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీ జంక్షన్ వద్దనున్న అంబేద్కర్ సామాజిక భవనంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమాని, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ –3 జి.కృష్ణంరాజు కేక్ కట్ చేసి చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ చిరంజీవి స్వయంకృషితో ఎవ్వరి సహకారం లేకుండా సినీపరిశ్రమలో కష్టపడి మెగాస్టార్ స్థాయికి ఎదిగిన మహానుభావుడని, సమాజం మనకి ఏమిచ్చిందని కాకుండా సమాజానికి మనమేమి చేసాం అనే ధోరణిలో గొప్ప ఆలోచనచేసి, తమ అభిమానులను సైతం సేవామార్గంలో నడిపించే గొప్ప మనసున్న మగమహారాజు అని, అందుకే చిరంజీవి భారతదేశమే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ గొప్ప నటుడు చిరంజీవి అని అన్నారు. మరో విశిష్ట అతిధిగా హాజరైన జనసేన పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు మాట్లాడుతూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలను సేవారూపంలో ప్రజల్లోకి తీసుకెల్తూ సమాజాసేవలో మెగాఫ్యామిలీ అభిమానులే ముందున్నారని అంటూ మెగాభిమానులు చేసే సేవలను కొనియాడుతూ ఇంతగొప్ప సేవామూర్తి చిరంజీవికి భారతరత్న ఇచ్చి ఆయన్ను గౌరవించిన నాడే తనసేవలకు సార్ధకత అని అన్నారు. అనంతరం చిరంజీవి పుట్టినరోజు సందర్బంగా నిర్వహించిన నడక పోటీల్లో గెలుపొందిన విజేతలకు వాకర్స్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్స్ ముఖ్య అతిధిగా విచ్చేసిన జి కృష్ణం రాజు చేతులమీదుగా అందించారు. జనసేన నాయకులు అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం గౌరవధ్యక్షులు పిడుగు సతీష్, అధ్యక్షులు కొయ్యాన లక్ష్మణ్ యుదవ్, కార్యదర్శి లోపింటి కళ్యాణ్, జనసేన నాయకులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శీర కుమార్, జనసేన నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, సభ్యులు యాతపేట రవి, కులదీప్ పాల్గొన్నారు.

## నారీస్వరం

# “నా సేన కోసం నా వంతు”

సరిహద్దులు లేనిది, హద్దులు చెరిపేసి అందరిని ఒక్కచోట చేర్చేది అభిమానం. కోట్ల మంది అభిమానులు ఉండటం, ఆ అభిమా నమే ధనంగా, అభిమానులే నడిపించే ఇంధనంగా, గెలుపు, ఓటమి సంబంధం లేకుండా సాగుతున్న నిరంతర ప్రవాహం. సినిమా రంగ ంలో రికార్డులు తిరగరాసే శక్తివంతమైన అభిమాన గణం, రాజకీయ పరంగా అధినేత అడుగుల్లో నడిచే జనసైన్యం ఉండటం జనసేనాని పవన్ కళ్యాణ్ అతి పెద్ద బలం. పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్ర మాన్ని కూడా ప్రాణం పెట్టి ముందుకు తీసుకొని వెళతారు. ప్రతి సంవత్సరం అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను ఎంతో ఘనంగా, ఉత్సాహం నింపుకొని ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ చేస్తూ అభిమానాన్ని చాటుకొనే సంప్రదాయం ఉంది. వ్యక్తిగతంగా జన్మదిన వేడుకలకు దూరంగా ఉండే మన నాయకుని జన్మదినాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే మనం అధినాయకుని వ్యక్తిత్వానికి వన్నె తెచ్చే రాజకీయ ప్రస్థానంలో మన వంతు భాగస్వామ్యం ఇవ్వటం మన అందరి బాధ్యత.

ఏ రాజకీయ పార్టీ మనుగడ అయినా విరాళాల మీద ఆధారపడి ఉంటుంది కానీ జనసేన పార్టీ నిర్వహణ భారం మొత్తం అధినేత పైనే ఉంది. స్వచ్ఛందంగా వచ్చే విరాళాలు తప్ప ఆయన అడగరు. ఈ విషయంలో స్వచ్ఛంద ఆర్థిక సహాయం చేసే వారు కూడా ఉండటం వలన మన జనసేనానికి కొంత ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నారు. నవతరానికి చైతన్యం కలిగించే విధంగా, జనా న్ని మంచి లక్ష్యం వైపు ప్రయాణించేలా పారదర్శకత ప్రతిబింబించేలా ఎన్నో వినూత్న ఆలోచనలు చేస్తూ, ఆచరించే రాజకీయ పార్టీ అధినేత ోగా జనసేనాని రాజకీయ యవనిక పై కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. అటువంటి మన నాయకునికి అండగా నిలవాల్సిన సమయం ఇది. ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలు ఆచరించే సమూహ నిధుల సేకరణ (Crowd Funding) ద్వారా పార్టీ అభివృద్ధికి కొత్త పంథాను అనుసరిం చాల్సిన సమయం ఆసన్నమైంది. స్కీముల పేరుతో స్కాములు చేసే రాజకీయ నాయకుడు కాదు, వచ్చే ఆదాయానికి నిక్కచ్చిగా టాక్స్ కట్టే మచ్చ లేని నాయకుని కోసం మద్దతుగా నిలబడాలి.

మన రేపటి భవిష్యత్తు కోసం ఆయన పోరాడుతుంటే పార్టీకి అండగా ఆర్థిక పరిపుష్టి చేకూర్చేలా సాగుతున్న ప్రస్థానంలో అందరిని భాగస్వామ్యం ఉండేలా క్రౌడ్ ఫండింగ్ విధానాన్ని విస్తృతం గా ప్రచారం చేస్తూ చేపట్టాలి. మనం నమ్మిన నాయకుడి కోసం, నడిపిస్తున్న సిద్ధాంతాల కోసం, ఆచరిస్తున్న విధానాల కోసం, పార్టీ నిర్వహణ కొరకు మన వంతుగా ఆర్థిక సహాయం అందించటానికి మార్గం సానుకులమవుతుంది. ఈ ప్రక్రియలో మన పార్టీ భావజాలం జనాన్ని ఎంత ప్రభావితం చేసిందో తెలియటంతో పాటు వచ్చిన జమ, ఖర్చుల లెక్కల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుంది. అన్ని రాజకీయ పార్టీలు వ్యక్తుల నుండి, సంస్థల నుండి, కార్పొరేట్ వ్యాపార సంస్థల నుండి సేకరించినట్లు విరాళాలు సేకరిస్తే అధికారం చేపట్టినప్పుడు వారి ప్రయోజనాల కోసం ప్రజలను పక్కకు పెట్టే పరిస్థితి వస్తుంది. అవినీతి రాజ్యమేలుతుంది అవినీతి పై రాజీ లేని పోరాటం సిద్ధాంతం గా సాగే జనసేన పార్టీ అనుచరులుగా ఈ తరహా విధానానికి స్వస్తి చెప్పి “సమూహ నిధుల సేకరణ” పై దృష్టి సారించి ఈ విధానం వివరిస్తూ మన కుటుంబ సభ్యులను, స్నేహి తులను, సన్నిహితులను, పార్టీ సానుభూతి పరులను “నా సేన కోసం నా వంతు” కార్యక్రమంలో భాగస్వామ్యులను చేద్దాం. పైగా ఈ కార్య క్రమం ద్వారా ఇచ్చే విరాళాలకు ఆదాయపన్ను మినహాయింపు వర్తిస్తు ంది. ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా 10 రూపాయలు కూడా మనస్ఫూర్తిగా ఇచ్చే విధంగా “నా సేన కోసం నా వంతు” కార్యక్ర మాన్ని విజయవంతం చేస్తూ తక్కువ మొత్తములో అయినా ఎక్కువ మందిని ఈ కార్యక్రమ భాగస్వామ్యం వైపు నడిపించుదాం.

ఎన్నో ఏళ్ళుగా అభిమానాన్ని ఏదో ఒక రూపంలో తెలి యచేసే మనం పార్టీ అభివృద్ధికి ఉపయోగించేలా తోచినంత ఆర్థిక సహాయం అందించేందుకు “నా సేన కోసం నా వంతు” కార్యక్రమా న్ని విస్తృతంగా నిర్వహించాలి. ఎందుకంటే మన ప్రయత్నం సమాజం కొరకు, మన అడుగులు రేపటి తరాల కొరకు, మన పయనం మార్పు వైపు కొనసాగాలి. జై జనసేన !!

“నా సేన కోసం నా వంతు” కార్యక్రమం 7288040505 నంబర్ ద్వారా గూగుల్ పే, ఫోన్ పే, పేటియం ఏదైనా ఉపయోగించి విరాళం అందించవచ్చు.

– టీం నారీస్వరం

# వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్... జనసేన ఎన్నికల వ్యూహం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్థానంలో 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టాం. పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాం. ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ పెట్టాం. పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పార్టీని ముందుకు తీసుకువెళ్లాం. జనసేనలో ఉన్నది ప్రజా స్వామ్యం.. కులస్వామ్యం కాదు. ఒక కులమే ఓన్ చేసు కుంటానంటే కుదరదు. కాన్షీరాం ఏర్పాటు చేసిన బీఎస్పీ కూడా... ద్వేషించిన బ్రాహ్మణులతోనే చేతులు కలపాల్సి వచ్చింది. జనసేన ఆవిర్భావం నుంచి స్పష్టంగా ఉన్నాం, ఆంధ్ర ప్రదేశ్ బాగుండాలంటే అన్ని కులాలూ బాగుం డాలి. ఒక కులాన్ని వర్గ శత్రువుగా ప్రకటించి ముందుకు వెళ్లే పరిస్థితులు లేవు. పార్టీలో ఇబ్బంది ఉంటే ఎవరైనా బయటికి వెళ్లిపోవచ్చని చెప్పాం. ఈసారి గతం మాదిరి తప్పులు చేయం. ఆ క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్య కర్తలు ఉండాలని కోరుకుంటున్నాం రాష్ట్రాన్ని సరిదిద్ద బోయే ముందు మా పార్టీలో ఉన్న లోటుపాట్లు సరిదిద్ది ఆంధ్రప్రదేశ్ ని ఒక అద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. కొన్ని వారాలుగా జనవాణి, జనసేన కౌలు రైతు భరోసా యాత్రల్లో చాలా కొత్త సమస్యలు, బాధలు, ప్రజలు ఎదు ర్కొంటున్న కష్టాలు మా దృష్టికి వచ్చాయి. ఈ రోజు పీఏసీ లో మాట్లాడిన మాటల్లో 2008 నుంచి మేం చేసిన ప్రయా ణం. రాజకీయ ప్రస్థానంలో ఏం చూశాం.. ఏం చేయకూ డదు.. మేం ఏమి నేర్చుకున్నాం.. ఎలాంటి వ్యక్తులు పార్టీలో ఉంటే ఏం జరుగుతుంది.. తప్పులు ఉంటే ఎలా సరిదిద్దుకోవాలి అనే అంశాలు కూలంకషంగా చర్చిం చాం. రాజకీయాల్లో ఒకసారి దెబ్బతిన్న తర్వాత జనసేన ఆవిర్భావానికి ముఖ్య కారణం ఆంధ్రప్రదేశ్ విభజన తర్వా త అభివృద్ధికి దూరం అయిపోతోంది. రాజధాని లేని ఊరుగా మారిపోయింది. 14కు పైగా బీసీ కులాలకు తెలంగాణలో గుర్తింపు లేకుండా పోతోంది. రాజధాని లేక పెట్టుబడులు రాకుండా పోతున్నాయి.

**బెదిరిస్తే బెదిరిపోయేవాళ్లం కాదు.**

నేను ఒకరు గెలిస్తే చూసి అసూయ పడే వ్యక్తిని కాదు. వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు, 25 మందికి పైగా ఎంపీలు ఉన్నప్పుడు పాలన అద్భుతంగా ఉంటుందని భావించాం. రాష్ట్రాన్ని బలంగా ముందుకు తీసుకువెళ్తారని అనుకున్నాం. వారికి సంబంధించిన వ్యక్తులు ముఖ్య మంత్రి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే.. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటామని చెప్పాం. అదే ఈ రోజు వరకు పాటిస్తూ వచ్చాం. నిన్న రాయలసీమ యాత్రలో కడప జిల్లాకు వెళ్తున్నామంటే.. అన్ని సామాజిక మాధ్యమాలు, ప్రసార సాధనాల్లో యాత్ర ఎలా సాగుతుంది. జనసేన వాళ్లను తిరగనిస్తారా లాంటి వార్తలు చూస్తే.. ఇలాంటి ఆలోచనా ధోరణి చూసి రాయలసీమలోకి.. కడపలోకి ఎవరూ అడుగు పెట్టలేరు. ముఖ్యంగా కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన నాయకులు ఎవరూ అక్కడ అడుగుపెట్ట లేరన్న భయాన్ని కలిగించే భావన కొన్ని దశాబ్దాలుగా కలిగించారు. జనసైనికులు, వీర మహిళలు, మా పార్టీ నాయకులకు అలాంటి భయాలు లేవు. జాతీయభావాలతో పెరిగిన వాళ్లం. మనుషులంతా సమసమాజం కావాలని కోరుకునే వాళ్లం. మాకు ఒక ప్రాంతం ఎక్కువ కాదు, ఒక ప్రాంతం తక్కువ కాదు. ఒక ప్రాంతంలోని వ్యక్తులు బెది రిస్తే బెదిరిపోయేవాళ్లం కాదు. నేను చూసింది.. మిగతా పెద్దలతో మాట్లాడింది.. రాయలసీమ నుంచే అత్యధిక మంది ముఖ్యమంత్రులు వచ్చారు. ఈ రోజుకీ రాయల సీమ ఎందుకు వెనుకబడి ఉంది అనే అంశమే. ఆ ప్రాం తంలో వేల ఎకరాల భూములు, మైన్స్ ఉన్నాయి. యువత మాత్రం ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. యువత ఉపాధి అవకాశాలు కల్పించమని అడుగుతు న్నారు. కొద్ది మంది రాయలసీమ నాయకులు రాయల సీమ వెనుకబడి పోయిందనే నినాదం మీదే బతుకుతారు. వెనుకబాటుని పారద్రోలడానికి ఏం చేయాలో చెప్పరు.

**- సెటిల్మెంట్ కల్చరే రాష్ట్ర విభజనకు కారణం**

తెలంగాణలో ఆంధ్రా వాళ్లు దోచేస్తున్నారన్న భావన రావ డానికి అలాంటి సెటిల్మెంట్ కల్చరే కారణం. దీని దుష్ప లితం ఆంధ్ర ప్రజలు మొత్తం అనుభవించారు. సిద్ధవటం లాంటి చోట్ల పచ్చటి పొలాలు.. రైల్వే కోడూరు లాంటి చోట్ల తోటలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో చక్కటి విద్యా సంస్థలు ఉన్నాయి. అయితే అవన్నీ రాజకీయ నాయకుల చేతిలో ఉన్నాయి తప్ప ప్రజల చేతిలో లేవు. రాయలసీమ నుంచి వచ్చిన నాయకులు కోస్తాంధ్రలో స్థలాలు కొని పెట్టుబడులు పెడతారు. దేశం నుంచి గాని మిగతా రాష్ట్రం నుంచి ఎవ్వరూ వెళ్లి రాయలసీమకు పెట్టుబడులు ఎందుకు పెట్టలేరంటే అక్కడ కొద్ది మంది నాయకులు పడ నివ్వరు. ఏ పరిశ్రమ వచ్చినా కప్పం కట్టాలి. రాయల సీమలో పరిశ్రమ స్థాపించాలంటే కప్పం కట్టాలి. అది ప్రభుత్వానికి కాదు. ఆ ప్రాంతంలో ఆధిపత్యం ఉన్న వ్యక్తు లకు కట్టాలి. కప్పం కట్టకుంటే కియా లాంటి మల్టీనేషనల్ ఫ్యాక్టరీ మీద దాడి చేసినట్టు చేస్తారు. అలాంటప్పుడు మిగ తా రాష్ట్రం నుంచి వెళ్లి అక్కడ పరిశ్రమలు స్థాపించాలంటే సాధ్యపడే విషయమేనా ? పెట్టుబడులకు అనుకూల పరిస్థి తులు లేనంత వరకు రాయలసీమ వెనకబడే ఉంటుంది. దానికి కారణాలు ఏంటి? అభివృద్ధి కేలవం కొద్ది మంది చేతుల్లోనే ఉండిపోయింది. ఆ పరిస్థితులు పోవాలంటే రాయలసీమ రాజకీయాల్లోకి కొత్త రక్తం రావాలి.

**ఆ సైనికుడి మాటలు బాధించాయి.**

తిరుపతి జనవాణిలో కశ్మీర్ కౌంటర్ ఇంటెలిజెన్స్ లో పని చేసే రెడ్డి ప్రసాద్ అనే సైనికుడు శెలవు పెట్టుకుని మరీ వచ్చి తన రెండు ఎకరాలు కబ్జా చేసేశారని చెప్పారు. మిలటరీలో అధికారులు భారత భూభాగంలోకి ఎవరైనా అడుగుపెడితే కాల్చేయమని చెబుతారు. నేను నా మాతృ భూమిని కాపాడుతుంటే.. నాకున్న రెండెకరాలు అక్కడున్న స్థానిక నాయకులు లాగేసుకున్నారు. సేనవరికి చెప్పాలని బాధపడ్డారు. ఆయన చెప్పిన మాటలు ఆవేదన కలిగిం చాయి. వ్యవస్థలు పని చేయడం మానేశాయి.

**ఆ ప్రభుత్వంలో అందరి పదవులు అలంకారప్రాయమే**

కోస్తాంధ్రలో దళితులు, వెనుకబడిన తరగతులకు గొంతెత్తి చెప్పుకునే అవకాశం ఉంది. రాయలసీమలో గొంతెత్తి చెప్పడానికి కూడా అవకాశం లేదు. కొద్ది మంది నాయ కులు ఓపెన్ గానే చెబుతారు- ఇది మా ఇలాకా.. మా ఆధిపత్యాన్ని వదులుకోం. అని, రాయలసీమలో అత్యధికం గా బీసీలు ఉన్నారు.. యాదవులు, పద్మశాలీలు, దేవాం గులు ఉన్నారు. బలిజ కులాలు, ఉపకులాలు ఉన్నాయి. ముస్లిం తెగల్లో దూదేకులు ఉన్నారు. ఇంత మంది ఉన్నా ఎక్కువ మంది బయటకు రాలేకపోతున్నారు. యువత బయటకు వచ్చి ఈ పరిస్థితులు మారాలని కోరుకుంటు న్నారు. అలా మారాలంటే అలంకార ప్రాయమైన పదవు లు కాకుండా ఆ పదవికి న్యాయం చేయగలిగే పరిస్థితులు ఉండాలి. ఇప్పుడు ఎవరికి హోం మంత్రి ఇచ్చినా అది అలంకారప్రాయంగానే ఉంది. పదవితో పాటు సెక్యూరిటీ ఇస్తారు. నిర్ణయాలు తీసుకునే అధికారం మాత్రం వారికి ఉండదు.

**మేనిఫెస్టోలో దివ్యాంగులకు ప్రత్యేక స్థానం**

2008లో ప్రారంభించిన రాజకీయ ప్రస్థానంలో అధికారం చూడని కులాలకు అధికారం రావాలనుకున్నాం. ఆ రోజు: నిలబెట్టుకోలేకపోయాం... ఇప్పుడు ఖచ్చితంగా నిలబెట్టు కుంటాం.. దీని కోసం అధికారం చూడని కులాల్లో యోగ్య త ఉన్న వ్యక్తుల్ని గుర్తించే విధంగా పార్టీ విధానం ఉండా లని పీఏసీలో నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ స్మశానవాటి కలు, మైనారిటీల స్మశాన వాటికలు, వక్ఫ్ బోర్డు ఆస్తులు కబ్జాలు పెట్టిస్తుంటే ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి. జనవాణి లో కడప నుంచి వచ్చిన మైనారిటీ నాయకులంతా మా ఆస్తులు కాపాడండి మేం మిమ్మల్ని నమ్ముతున్నామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ, వెనకబడిన ముస్లింల ఆర్థిక పరిపుష్టి కోసం ఈ రోజు నిర్ణయం తీసుకున్నాం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు శ్రీ మందకృష్ణ మాదిగ దివ్యాంగుల మీటింగ్ పెట్టారు. అప్పుడు ఇంత మంది ఉన్నారా అనిపిం చింది. ఆ రోజున అంతా విమర్శించారు. ఆయన్ని, వారు నన్ను కలిసినప్పుడు కులం కంటే వివక్షతో మమ్మల్ని చూస్తున్నారు అని చెప్పిన మాటలు బాధ కలిగించాయి. సీపీఎఫ్ పెట్టినప్పుడు వారికి ఏదో చేయాలనిపించింది. రెండు, మూడు వేల పించన్లు ఇవ్వడం కాదు. వారికి ఏం చేయాలనే ఆలోచనతో మేనిఫెస్టోలో దివ్యాంగులకు ప్రత్యేక స్థానం ఉండాలని నిర్ణయించుకున్నాం.

---

(మొదటిపేజీ తరువాయి)

## భవిష్యత్తు పోరాటాలకు
# బలమైన బాటలు

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఇప్పటి వరకు పార్టీ చేసిన కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చించాం. పార్టీని ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాలు ఉండాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచించారు. నాలుగు విడతల్లో జరిగిన జనవాణి కార్యక్రమంలో అనేక అర్జీలు వచ్చాయి. ముఖ్యంగా వైసీపీ దౌర్జన్యాలు, అరాచకాలపై అనేక మంది బాధితులు ఫిర్యాదు చేశారు. వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్రపై చర్చించాం. భవిష్యత్తులో రాజకీయంగా ఎలా ముందుకెళ్లాలి. ఇతర పార్టీల నుంచి పార్టీలో చేరడానికి చాలా మంది సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నారు. వారిని మనస్ఫూర్తిగా ఆహ్వానించమని అధ్యక్షులు వారు చెప్పారు.

**నాలుగు తీర్మానాలకు ఆమోదం**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులతోపాటు జిల్లా పార్టీ అధ్యక్షులతో కూలంకషంగా చర్చించి నాలుగు తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాం. దివ్యాంగులకు సామాజిక భద్రతలో భాగంగా అందాల్సిన పెన్షన్లు, ఉపకరణాలను ఈ ప్రభుత్వం దూరం చేస్తోంది. దివ్యాంగుల ఆస్తులను సైతం ఆక్రమించుకొని వేధిస్తోన్న ఉదంతాలు జనవాణి ద్వారా వెలుగులోకి వచ్చాయి. పార్టీ పరంగా వారి అండగా ఉండాలనే ఉద్దేశంతో "దివ్యాంగుల సంక్షేమం సామాజిక భరోసా జనసేన బాధ్యత" అనే తీర్మానం చేశాం. వక్ఫ్ ఆస్తులను వైసీపీ నాయకులు ఆక్రమించుకుంటున్నారు.

వారి గెలుపుకు అండగా ఉన్న వర్గాలనే దోచుకుంటున్నారు. ముస్లిం సోదరులకు అండగా నిలబడాలని "ఎక్ఫ్ ఆస్తుల పరిరక్షణ... వెనుకబడ్డ ముస్లింల ఆర్థిక తోపాటు పరిపుష్టి" అనే అంశం తీర్మానంలో పెట్టాం. "అధికారానికి దూరంగా ఉన్న కులాలకు నిజమైన రాజకీయ సాధికారత' వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ సహజ వనరులను దోచుకుంటున్న వైసీపీ నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించాలని 'వైసీపీ విముక్త: ఆంధ్రప్రదేశ్' తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాను" అని తెలిపారు.

---

# సమస్యల నిలయం యలమవారిదిన్నె

- ఈ ప్రాంతంలోకి వెళ్ళే రోడ్డు పూర్తిగా దెబ్బతింది
- ఇళ్ళను ఆనుకుని కరెంట్ తీగలు
- ఇళ్ళ ముంగిటే కరెంట్ స్థంబాలు ఉండడంతో గతంలో ఓ బాలిక షాక్ తగిలి మృతి చెందింది
- ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కి నెల్లూరు సిటీలో పేదల ఇళ్ళు పగలగొడుతూ మూడు కాలువల రీటెయినింగ్ గోడల బినామీ కాంట్రాక్టులపై ఉన్న శ్రద్ధ నమ్మి ఓట్లేసిన ప్రజల సమస్యలను తీర్చడం మీద లేదు
- పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజక వర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినో ద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా 103వ రోజున 13వ డివిజన్ యలమవారిదిన్నెలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ యలమవారిదిన్నెలో అనే క సమస్యలు తిష్టవేసి ఉన్నాయని అన్నారు. నెల్లూరు నగరంలో జాతీయ రహదారి దాటి ఈ ప్రాంతానికి చేరుకునే రోడ్డు అధ్వాన్నంగా తయారై ఉందని, బాగుచేయలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం



ఉందన్నారు. ఈ ప్రాంతంలో కరెంట్ స్థంబాలు ఇళ్ళ ముంగిట ఉన్నాయని, కరెంట్ తీగలు ఇళ్ళను ఆనుకుని ఉన్నాయని, ప్రజలు అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్ళినా ఈ సమస్య పరిష్కారం కావట్లేదని, జనసేన పార్టీ తరపున ఈ సమస్యపై పోరాడుతామన్నారు. గతంలో ఇంటి ముందు ఆట లాడే ఓ బాలిక కరెంట్ స్థంబానికి తగిలి షాక్ తో మరణించిందని, ఆ చిన్నారి తల్లిదండ్రుల వేదన తనకు ఎంతో బాధ కలిగించిందని కేతంరెడ్డి తెలి పారు. ఈ ప్రాంతంలో ప్రజలందరూ గత ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలబడి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ గెలుపులో కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నమ్మి ఓట్లేసిన ప్రజల సమస్యలను, అభి వృద్ధిని గాలికొదిలేసి నెల్లూరు సిటీలో పేదలకు ఎటువంటి ఆసరా చూపకుండా ఇళ్ళు పగలగొ డుతూ మూడు కాలువల రీటెయినింగ్ గోడల బినా మీ కాంట్రాక్టుల దోపిడీ పైనే తన పూర్తి దృష్టి పెట్టి ఉన్నాడని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆరోపించారు. ఎప్పుడు ఎమ్మెల్యే ఎన్నికలు జరిగినా ఈసారి నెల్లూ రు సిటీ నియోజకవర్గంలో ప్రజలందరి ఆశీస్సు లతో గెలిచేది జనసేన పార్టీయే అని, పవనన్న ప్రభుత్వంలో నెల్లూరు సిటీ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి చూపెడతానని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# నాయుడుపేట మున్సిపాలిటిలో పవనన్న ప్రజాబాట 24వ రోజు

**సూళ్ళూరుపేట (జనస్వరం) :** నాయుడుపేట మున్సిపాలిటీ లో 1వ వార్డ్ లో చంద్రబాబు నాయుడు కాలనీలో పూర్తి చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారు జనసేన రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆత్మహత్య చేసుకున్న మూడు వేల కౌలు రైతుల కుటుంబాలకు తన కష్టార్జితంలో నుండి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున సహాయమ చేస్తున్నారని అన్నారు. జనవాణి కార్యక్ర మం ద్వారా ప్రజాసమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలుస్తున్నారని.. అటువంటి వ్యక్తిని ఈసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఇక్కడి ప్రజల అభిప్రాయం వ్యక్తం చేశారు. అర్హత ఉన్నప్పటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలేదని పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జనసేనపార్టీ సిద్దాంతాలు..ఆశయాలతో పాటు జనసేనపార్టీ అధికారం లోకి వస్తే అమలు చేయనున్న మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అధినేత పవన్ కళ్యాణ్ సుసంపన్నమైన పరిపాలన అందించే దిశగా పవనన్న షణ్ముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వీరఘట్టం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



**వీరఘట్టం, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం, నడుకూరు గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీనటులు, మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా చిరంజీవి మనవసేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సాయి మారుతి ధ్యాన మందిరంలో జనసేన పార్టీ నాయకులు, మెగాస్టార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు ఉదయాన్నే చిరంజీవి పేరిట గోత్రనామాలతో శ్రీ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమాని, చిరంజీవి మనవ సేవా సంఘం అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు బి.పి.నాయుడు కేక్ కట్ చేసి చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిరంజీవి స్వయంకృషితో ఎవ్వరి సహకారం లేకుండా సినీ పరిశ్రమలో కష్టపడి మెగాస్టార్ స్థాయికి ఎదిగిన మహానుభావుడని, సమాజం మనకి ఏమిచ్చిందని కాకుండా సమాజానికి మనమేమి చేసాం అనే ధోరణిలో గొప్ప ఆలోచనచేసి, తమ అభిమానులను సైతం సేవామార్గంలో నడిపించే గొప్ప మనసున్న మగమహారాజు అని, అందుకే చిరంజీవి భారత దేశమే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ గొప్ప నటుడు చిరంజీవి అని అన్నారు. మరో విశిష్ట అతిథిగా హాజరైన జనసేనపార్టీ నాయకులు జనసేన జాని మాట్లాడుతూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలను సేవారూపంలో ప్రజల్లోకి తీసుకెల్తూ సమాజాసేవలో మెగాఫ్యామిలీ అభిమానులే ముందున్నారని అంటూ మెగాభిమానులు చేసే సేవలను కొనియాడుతూ ఇంతగొప్ప సేవామూర్తి చిరంజీవికి భారతరత్న ఇచ్చి ఆయన్ను గౌరవించిన నాడే తన సేవలకు సార్ధకత అని అన్నారు. అనంతరం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రియాశీలక సభ్యులు మత్స పుండరీకం, కంటు మురళి, మత్స.కృష్ణా రావు, వాన కైలాష్, చిన్ని, కర్నేన సాయి పవన్, కోడి వెంకటరావు నాయుడు, అభిమానులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చూసి సీఎం జగన్ బుద్ధి తెచ్చుకోవాలి

**- కౌలు రైతుల ఆత్మహత్యలను సీఎం జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఎందుకు ఆపలేక పోతున్నారు?**

**- ప్రభుత్వం చేయాల్సిన పనిని పవన్ కళ్యాణ్ చేస్తున్నారు**

**- రైతులకు భరోసా భవిష్యత్తుపై నమ్మకం కలిగించేందుకు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం జనసేన రైతు భరోసా యాత్ర**

**- సొంత జిల్లా కడపలో కౌలు రైతులను గాలికొదిలేసిన గాలి సీఎం జగన్**

**- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్**



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ తన సొంత నియోజకవర్గంలో కౌలు రైతుల ఆత్మహత్యలు ఆపలేకపోయారని అక్కడ కూడా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన అండగా నిలబడ్డారని, సీఎం సొంత జిల్లాలో 176 మంది ఆత్మహత్య చేసుకుంటే ఒక్కరికి కూడా పరిహారం అందించలేదని, ఈ ముఖ్యమంత్రి రైతు ద్రోహని, సీఎం సొంత జిల్లాలో 119 మందికి ఆర్థిక సాయం చేసే అండగా నిలబడిన పవన్ కళ్యాణ్ రైతు పక్షపాతి అని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగం పవన్ కళ్యాణ్ గురించి కొనియాడుతున్నారని, సొంత నియోజకవర్గం సొంత జిల్లాకు సీఎం జగన్ రైతులకు అండగా నిలబడకపోతే ఇక రాష్ట్ర రైతాంగానికి ఏవిధంగా అండగా నిలబడతారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటనను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారని, కౌలు రైతులను పరిహారం తీసుకోకుండా ప్రలోభపెట్టే పనులు చేసినా పవన్ కళ్యాణ్ పై సంపూర్ణ నమ్మకం విశ్వాసంతో రైతులు ఈ సభకు హాజరయ్యారని, ఈ 3 సంవత్సరాల సీఎం జగన్ పాలనలో 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఒక్కరికి కూడా పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వేల మంది కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర నిర్వహిస్తు అండగా నిలబడుతున్నారని, రైతు భరోసా ఎగ్గొట్టి ఎందుకు కౌలు రైతుల మధ్య కులాల చిచ్చు పెట్టిన సీఎం జగన్ పవన్ కళ్యాణ్ ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని, ప్రభుత్వ సహకారం లేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు కులం మతం ప్రాంతం అనే తేడా లేకుండా భరోసా కల్పిస్తూ ఆర్థిక సాయం పవన్ కళ్యాణ్ చేస్తున్నారని, కడపలో 60 వేల పైచిలుకు కౌలు రైతులు ఉంటే లో కేవలం 2500 కార్డులు మాత్రమే ఇచ్చారని ఇంతకన్నా సీఎం జగన్ కు సిగ్గుచేటు ఏముంటుందనన్నారు. సీఎం జగన్ రైతుల పట్ల కపట ప్రేమ నటిస్తున్నారని, కానీ పవన్ కళ్యాణ్ వారి కన్నీళ్ళు తుడుస్తున్నా గొప్ప మానవతావాది అని, విమర్శలు చేసే వైసిపి నాయకులు మంత్రులు కౌలు రైతులకు ఏడు లక్షల రూపాయల పరిహారం ఎందుకు చెల్లించాలేదో ముందు సమాధానం చెప్పాలని, నిజంగా మంత్రులకు సిగ్గుంటే కోనసీమలో రైతులు క్రాప్ హాలిడే పై స్పందించాలని సవాల్ విసిరారు.

# అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసిన గుడివాడ పట్టణ జనసైనికులు



**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా గుడివాడ పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసు పత్రిలో ఒక గర్భిణీకి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే స్పందించిన గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ రక్తదాతల స్ఫూర్తి పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ఆయన పేరు మీద నిండు గర్భిణీకి రక్తదానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సిద్ధాంతాన్ని తెలియజేసిన మా అభిమాన నటుడు చిరంజీవి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవం తున్ని కోరుకుంటున్నారని తెలియజేశారు. దయచేసి గుడివాడ పట్టణంలో ఉన్న యువత రక్తదానం వల్ల లేనిపోని అపోహలు పెట్టుకుంటున్నారని మనకి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మ ఇస్తారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని చిరంజీవి స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో 48 సార్లు రక్తదానం చేసిన నేను ఎంతో ఆరోగ్యంగా ఉన్నానని ప్రజల్లో లేనిపోని అనుమానాలు పెట్టుకుని రక్తదా నం ఇవ్వకుండా చేస్తున్నారని రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడు కలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, సురేష్,జగదీష్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ కరిం, చరణ్, జన సైనికులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి అధ్యక్షుడు రాహుల్ సాగర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస్ టాకీస్ నందు మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్, కార్యదర్శి భరత్ సాగర్, లు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని చాటిచెప్పిన ఏకైక వ్యక్తి మెగాస్టార్ చిరంజీవిని వారి సేవలను కొనియాడారు. తన అభిమానులు అయితే నేమి సినీ రంగానికి సంబంధించిన ఆర్టిస్టులు అయితే నేమి అందర్నీ ఆదుకునేందుకు ముందువరుసలో చిరంజీవి ఉంటారని చిరంజీవి అభిమానులుగా ఆయన స్ఫూర్తితో సమాజానికి తమకు తోచిన విధంగా ఎంతో కొంత సహాయం పడాలని తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి తమ అభిమాన హీరో అడుగుజాడల్లో నడుస్తూ రాబోయే కాలంలో మెగాస్టార్ చిరంజీవి భవిష్యత్తులో నటించబోయే ప్రతి ఒక్క సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని కోరుకొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, చైతన్య, రసీదు, రాము, నరసింహ, గోవర్ధన్, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కవులారు - పినపాక గ్రామాలలో రచ్చబండ



**మైలవరం, (జనస్వరం) :** జి.కొండూరు మండల పార్టీ ప్రెసిడెంట్ వైఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం పినపాక కవులూరు గ్రామాలలో జనసేన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలోని రైతులు, కార్మికులు, కూలీలు అనేక సమస్యల చెప్పారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ అక్కల రామ మోహన్ రావు (గాంధీ) మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజా సమస్యల పరిష్కార దిశగా జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్ మోహన్ రావు, జి.కొండూరు మండల పార్టీ ప్రెసిడెంట్ యర్రబోలు నరసింహారావు, బుల్లా రాజు, జనసేన నాయకులు నాగేశ్వరరావు, కిషోర్, రఘు, నాగరాజు, గోపి, వెంకటేశ్వరావు, గణేష్, రాజు,

# గోనెగండ్లలో మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలు

**- కష్టజీవి చిరంజీవి**

**- వెండితెరకు రారాజు అభిమానులకు అన్నయ్య**



**గోనెగండ్ల, (జనస్వరం) :** మకుటం లేని మహారాజు ఆపద వస్తే ఆదుకునే అపద్భాంధవుడు సేవాగుణంలో అందరివాడు అభిమానులు ముద్దుగా అన్నయ్య అని పిలిచే వెండితెర రారాజు మెగాస్టార్ చిరంజీవి 67 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన గోనెగండ్లలోని గంజహల్లి ఆటో స్టాండ్ సమీపంలో మెగా ఫ్యాన్స్ మండల అధ్యక్షులు మాలిక్, ఇస్మాయిల్, బిగ్ బాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివ్యంగ అభిమానులు వెంకటేష్, చెన్నప్ప, చేతుల మీదుగా కేక్ కత్తిరించి అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ మండల అధ్యక్షులు మాలిక్ మాట్లాడుతూ కష్టాన్ని నమ్మి శ్రమించి స్వయంకృషితో ఎదిగిన కష్టజీవి చిరంజీవి అని కొనియాడారు. అభిమానులకు ఆదర్శంగా నిలుస్తూ విపత్తుల సమయంలో అభిమానులు సైతం ఆదుకొనెల ముందుకు రావాలని సేవా గుణాన్ని అలవరచిన గొప్ప కార్యసాధకుడని అందుకే ఎవరికి అందని ఎత్తుకు ఎదిగి మెగాస్టార్ అయ్యారని ఎన్నో ఏళ్లుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు రక్తదానం నేత్రధాన కార్యక్రమలు చేస్తూ కరోన సమయంలో ఆక్సిజన్ కొరతను గుర్తించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆక్సిజన్ బ్యాంకులను ఏర్పాటు చేసి ఆదుకున్న గొప్ప మానవతావాది చిరంజీవి అని తెలిపారు. సినిమా కార్మికుల కోసం ట్రస్ట్ ఏర్పాటు చేసి వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని 10 పడకల వైద్యశాలను సొంత నిధులతో నిర్మించుటకు ముందుకు వచ్చారని ఇలాంటి గొప్ప నటుడు మెగస్టార్ చిరంజీవి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. 67 వ జన్మదిన వేడుకల్లో అభిమానులు, గానిగ హాజీవలి, దూద్ పిరా, కౌలుట్ల, ప్రకాష్, నన్నుబుడ్డి మాబు, చికెన్ ఖాసీం, సుబాన్, గౌండ మాబాష, మహమ్మద్, షేక్షవలి, ఖాసీం, పులికొండ, గూడూరు సాధిక్, ఉస్మాన్, మహబూబ్ బాషా,అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అనగానే తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు తడిసిపోయింది

- **ఓటమి భయం వైసీపీ నాయకుల్లో స్పష్టంగా తెలుస్తోంది**
- **వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి రిటర్న్ గిఫ్ట్ తప్పదు**
- **సీఎం జగన్ రెడ్డికి డబ్బు పిచ్చి**
- **నోట్ల కట్టల వాసన చూడనిదే నిద్రపట్టదు**
- **ఆస్తిలో వాటా ఎక్కడ ఇవ్వాల్సి వస్తుందని తోడబుట్టిన చెల్లినే గెంటేశాడు**
- **సీఎం ఢిల్లీ వెళ్లేది సొంత పనులు చక్కబెట్టుకోవడానికే**
- **రాష్ట్రం పాలిట దుష్టచతుష్టయం జగన్ రెడ్డి, సజ్జల రెడ్డి, విజయ సాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి**
- **పవన్ కళ్యాణ్ గురించి అవాకులుచవాకులు పేలితే నాలుక కోస్తాం**
- **నీలి చిత్రాలకు బ్రాండ్ అంబాసిడర్లు కొందరు వైసీపీ నేతలు**
- **విజయవాడ మీడియా సమావేశంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్**




**విజయవాడ, (జనస్వరం) :** వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ మా ఎన్నికల వ్యూహం అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించగానే తాడేపల్లి ప్యాలెస్ లోని ప్రభుత్వ పెద్దలకు, సలహాదారులకు తడిసిపోయిందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను అంతమొందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పవన్ కళ్యాణ్ చెప్పగానే వైసీపీ నాయకుల్లో భయం మొదలైందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు కష్టమని డిసైడ్ అయిపోయి ఇష్టానుసారం అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి రిటర్న్ గిఫ్ట్ తప్పదని, సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. మంగళవారం విజయవాడలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ “అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లుగా వైసీపీ ఏనాడూ సామాజిక న్యాయం పాటించలేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు ఇలా ఏ వర్గానికీ సరైన రాజకీయ సాధికారత ఇవ్వలేదు. ప్రెస్ మీట్లు పెట్టి పవన్ కళ్యాణ్‌ని తిట్టించడానికి మాత్రం జగన్ రెడ్డి సామాజిక న్యాయం పాటిస్తున్నారు. ఆ రెండు కంపెనీల నుంచే ఏడాదికి రూ. 35 వేల కోట్లు అధికారంలోకి రాగానే సీఎం జగన్ జేపీ వెంచర్స్, జే బ్రాండ్ అనే రెండు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ రెండు కంపెనీల నుంచి ఏడాదికి రూ. 35 వేల కోట్లు దండుకుంటున్నారు. ఇసుక తవ్వకాలను జేపీ వెంచర్స్ కు అప్పగించి భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారు. మద్యపాన నిషేధం అని చెప్పి రకరకాల పిచ్చి బ్రాండ్స్ తీసుకొచ్చి మద్యం ఏరులై పారిస్తున్నారు. కొంతమంది మంత్రులు వ్యభిచారుల్లా తయారయ్యారు. పార్టీ జెండాలో ఉన్న నీలి రంగును ఆదర్శంగా తీసుకొని నీలి చిత్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు. సిగ్గుపడేలా ప్రవర్తిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారని మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీదా, రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మీద ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. రోడ్ల దుస్థితి ప్రపంచానికి తెలియాలని డిజిటల్ క్యాంపెయిన్, సామాన్యుడి గళం వినిపించేలా జనవాణి, కౌలు రైతుల కుటుంబాలను ఆదుకోవాలని చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర వంటి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించడంతో నాదెండ్ల మనోహర్ ని టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. ఆయనకు కులాన్ని ఆపాదించి వేరే పార్టీతో లింకు పెడుతున్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టే మీ ప్రయత్నాన్ని తిప్పికొడతాం.

**బకాసురుడు వారసులు**

మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే నాలుకలు కోస్తాం. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల నుంచి లక్షల కోట్లు వెనకేసుకుంటున్నారు. బకాసురుడు మాదిరి మంది సొమ్ము తింటున్నారు. బకాసురుడు వారసులు వైసీపీ నేతలు. ఈ మూడున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? ఒక్క పెట్టుబడిని తీసుకొచ్చారా? 32 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు కనీసం 32 మందికైనా ఉద్యోగం ఇచ్చారా? అధికారానికి దూరంగా ఉన్న కులాలను కలుపుకొని అధికారంలోకి వస్తామని పవన్ కళ్యాణ్ చెప్పగానే మీకెందుకు అంత ఉలిక్కిపాటు.

**షర్మిలను తరిమేశారు**

మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ కి ఆశయాలు తప్ప ఆస్తులు లేవు. ఆయనకు జగన్ రెడ్డిలా ఫ్యాక్టరీలు, ప్యాలెస్ లు లేవు. సండూర్ పవర్, భారతీ సిమెంట్, సాక్షి పేపర్, సాక్షి ఛానల్ వంటి పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు లేవు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు సంపాదించిన ఆయన అధికారంలోకి వచ్చాక రూ.5 లక్షల కోట్లు సంపాదించారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఆయనకు ఉన్న డబ్బు పిచ్చి వల్ల నోట్ల కట్టల వాసన చూడనిదే నిద్రపట్టదని చర్చించుకుంటున్నారు. ఆస్తుల మీద మమకారంతో సొంత చెల్లికి ఎక్కడ వాటా ఇవ్వాల్సి వస్తుందోనని ఇంటి నుంచి వెళ్లగొట్టారు. సొంత చెల్లికి చిల్లిగవ్వ ఇవ్వని ముఖ్యమంత్రికి ఎంత డబ్బు పిచ్చి ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి.

**సీఎం ఢిల్లీ పర్యటన వల్ల రూపాయి ఉపయోగం లేదు**

పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలే వైసీపీ నాయకులకు ఒకటే చెబుతున్నాం. మా నాయకుడి మీద సీబీఐ, ఈడీ కేసులు లేవు. సూటు కేసు కంపెనీలు పెట్టి ప్రభుత్వాలను మోసం చేయలేదు. అక్రమ ఆస్తుల కేసులో 16 నెలలు జైల్లో కూర్చొని రాలేదు. నిజంగా వైసీపీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే పార్లమెంటులో ప్రతాపం చూపించాలి. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ గురించి మాట్లాడాలి. జగన్ రెడ్డి పదే పదే ఢిల్లీ వెళ్తున్నారు. కేంద్ర పెద్దలను కలుస్తున్నారు. శాలువాలు కప్పుతున్నారు తప్ప రాష్ట్రానికి రూపాయి ఉపయోగం ఉండటం లేదు. మీ నాయకుడు ఢిల్లీ వెళ్తుంది ప్రజల కోసమా? లేక పర్సనల్ పనుల కోసమా? ఢిల్లీలో కేంద్రాన్ని నిలదీస్తామని చెప్పి అక్కడ నిలబడలేక వంగిపోతున్న మాట వాస్తవం కాదా? దీనికి సమాధానం చెప్పాలి. ఢిల్లీలో జరిగినా పరిణామాలపై ఏనాడైనా ముఖ్యమంత్రి నోరు తెరిచారా? ఒక్క మీడియా సమావేశం పెట్టి మాట్లాడారా? ఢిల్లీ వెళ్లి ఏం సాధించారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రెస్ మీట్లు పెట్టి వైసీపీ మహిళ నాయకులు ఇష్టానుశారం బూతులు మాట్లాడుతున్నారు. మీరు జగన్ మాయలో పడి రాజకీయ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. సభ్యసమాజం తలదించుకునేలా బూతులు మాట్లాడి మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించొద్దు.

**ఆ నలుగురు రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేసి పంచుకున్నారు**

రాష్ట్రానికి పట్టిన దుష్టచతుష్టయం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రెడ్డి, విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి. ఈ నలుగురూ రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేసి దోచుకుంటున్నారు. ఒక్క ఛాన్సు పేరుతో వచ్చి ప్రజల మీదపన్నుల మీద పన్నులు వేసి నడ్డి విరుస్తున్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీల పెంపు ఇలా ఒక దాని పై ఒకటి వేసి వీరు బాదుడు బాదుతున్నారు. జగన్ పేరు చెబితే జనం పారిపోయే పరిస్థితి. ఈయన పాలన ఎప్పుడు ముగుస్తుందా అని ఎదురు చూస్తున్నారు. గోతుల పడ్డ రోడ్లను పూడ్చినా, అమరావతి రైతులకు అండగా నిలబడినా, నివర్ తుపాన్ సమయంలో రైతు కష్టాలు తెలుసుకున్నా, కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలబడినా అది పవన్ కళ్యాణ్ మాత్రమేనని అన్నారు. వైసీపీ పాలిట మాత్రం ఆయన కాలయముడు. రానున్న రోజుల్లో వైసీపీ విమర్శలు తిప్పికొట్టి, ప్రజా మద్దతు కూడగడతాం. జనసేన పార్టీ ప్రభుత్వాని ఏర్పాటు చేసి తీరుతాం.

**అమర్నాథ్ తండ్రి ఎలా చనిపోయారో చెప్పాలి**

పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తున్న మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆయన తండ్రి ఎలా మరణించారో బయటకు చెప్పగలరా? మీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే మరణానికి గల కారణం చెప్పండి. గుడివాడ అమర్నాథ్ కి పిల్లనివ్వడానికి విశాఖ ప్రాంతంలో చాలా మంది ఆలోచించిన మాట నిజం కాదా? అమర్నాథ్‌తో పెళ్లి అంటే బిడ్డ జీవితం ఏమవుతుందో అని భయపడిపోయారు. వీటికి ముందు సమాధానం చెప్పండి. తర్వాత పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుదాం. మరో మంత్రి దాడిశెట్టి రాజా కూడా విమర్శలు చేస్తున్నారు. దొంగ బంగారం, గంజాయి స్మగ్లింగ్ చేసి యువత జీవితాలతో ఆడుకుంటున్న ఆయన కూడా పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతున్నారు. ఇంకొక మంత్రి జోగి రమేష్.. ఆయన జోగి రమేష్ కాదు జోకర్ రమేష్. ఆయన ఏం మాట్లాడతారో ఆయనకే తెలియదు. ఓట్లు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తాడు. ఇక బెజవాడ బ్రహ్మానందం వెల్లంపల్లి కూడా విమర్శలు చేస్తున్నారు. సామాజిక న్యాయం కోసం స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ఇలాంటి కోవర్ట్, వెన్నుపోటు దారుల వల్లే విలీనం అయ్యింది. ఆనాడు ఈయన రాజశేఖర్ రెడ్డి కోవర్టుగా మారి చిరంజీవిని బలిపశువును చేశారు. పదిమంది నిలబడితే పార్టీని ముందుకు తీసుకెళ్తానని ఆనాడు పవన్ కళ్యాణ్ చెబితే ఒక్కరు కూడా నిలబడలేదు. ప్రజారాజ్యం పార్టీ విలీనంతో పవన్ కళ్యాణ్ కి సంబంధం లేకపోయినా ఆయన ప్రజలకు క్షమాపణలు చెప్పారు. మాజీ మంత్రి కొడాలి నాని మంత్రి పదవి పోయాక పిచ్చోడిలా మరిపోయి రోడ్ల మీద తిరుగుతున్నారు. ఇలాంటి వాళ్లందరూ అవాకులు చవాకులు పేలితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## కర్నాటకలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**కర్ణాటక (జనస్వరం) :** అఖిల కర్నాటక పవన్ కళ్యాణ్ జనసేన టీమ్, అఖిల భారత చిరంజీవి యువత నాయకులు ఉమేష్, బాలాజీ నాయుడు, అభిమానులు ఆధ్వర్యం లో కర్నాటక వైట్ ఫీల్డ్ లో కర్నాటక డాన్సు అకాడమి లో మెగా స్టార్ చిరంజీవి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, జిల్లా సీనియర్ నాయ కులు దారం హరిప్రసాద్, వైట్ ఫీల్డ్ ఏరియా ప్రముఖులు మరియు డాన్సు అకాడమీ పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు, కార్యక్రమం నిర్వా హకులు మాట్లాడుతూ కల్మషం లేని మనస్తత్వం వున్న మహానుభావులు చిరం జీవి అని, కష్టపడి ఒక్కో అడుగు వేసుకుంటూ నేడు మెగాస్టార్ గా ప్రఖ్యాతి గాంచి ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. తనకు ఆ స్థాయి ఇచ్చినటువంటి తన అభిమానులకు తన వంతుగా ఎన్నో సహాయ సహకారాలు అందిస్తూ అదేవిధంగా వైద్య సేవలు అందించడానికి ఒక ఆసుపత్రి నిర్మాణానికి నడుం బిగించిన మన మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. తదుపరి పారిశుద్ధ్య కార్మిక మహిళలు కు నూతన వస్త్రాలు అందజేసి అతిధులను గౌరవప్రదంగా సన్మానించారు.

## తమ్ముడికి అన్నయ్య అండగా నిలవాలి




- **చిరంజీవి గొప్ప మానవతావాది.**
- **సామాన్యుడు స్వయంకృషితో మెగాస్టార్ అయ్యారు**
- **విజయవాడ 48, 54 డివిజన్లలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న పోతిన మహేష్**

**విజయవాడ, (జనస్వరం) :** కోమల విలాస్ సెంటర్ వద్ద చిరంజీవి యువసేన అధ్యక్షులు పులిచేరి రమేష్ ఆధ్వర్యంలో పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొని కేక్ కటింగ్ చేసి అనంతరం పళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ముందుగా చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని, చిరంజీవి సామా న్యుడు నుంచి స్వయంకృషితో మెగాస్టార్ అయ్యా రని, చిరంజీవి గొప్ప మానవతవాది అని, మెగాస్టార్ చిరంజీవి అంటే ఒక సినిమా నేపద్యమే కాకుండా చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఇప్పటికే ఎంతో మంది కంటి చూపును పొందగా.. లక్షలాది మంది ఆపద సమయాల్లో ఉచితంగా రక్తాన్ని పొందారని, ప్రజల్లో రక్తదానంపై ఉన్న అపోహల్ని కూడా పోగొట్టే ప్రయత్నం చేసింది చిరంజీవి బ్లడ్ బ్యాంక్ అని, అందుకే ఈ బ్లడ్ బ్యాంకుకు ఇప్పుడు జాతీయ స్థాయి గౌరవం దక్కిం దని, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు, ప్లాస్మా డొనేషన్ వంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని కొనియడారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధికారంలో రావడానికి తమ్ముడికి అండగా అన్న య్య ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్ శంకర్, పొట్నూరి శ్రీనివాస్, నల్ల బిల్లి కనకారావు, మదన్ కుమార్, ఆలమూరి మల్లికార్జునరావు, లింగం శివప్రసాద్, కూర్మా రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ నిధులను పక్కదారి పట్టించిన వైసీపీ ప్రభుత్వం

**- పవనన్న ప్రజాబాటలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్విరామంగా 98వ రోజున 13వ డివిజన్ యలమవారిదిన్నెలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజా సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పట్ల తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీలోని యల మవారిదిన్నె ప్రాంతంలో ఎస్సీ ఎస్టీలు ఎక్కువుగా నివసిస్తున్నారని తెలిపారు. వీరి అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నిధులను కేటాయిం చకుండా పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల నుండి 10 లక్షల రూపాయల వరకు సబ్సిడీ లోన్లు రావాల్సి ఉన్నా, అర్హులకు అందడం లేదని, నిధులన్నీ ఉచిత పథకాల పేరుతో ప్రక్కదారి పడుతున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో ఈ ప్రాంతంలో రహదారులు, మౌళిక సదుపాయాల అభివృద్ధి చేయాల్సి ఉండగా, అలా జరక్కుండా ఆ నిధులు కూడా ప్రక్కదారి పడు తున్నాయని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రి అయితేనే బడుగు బలహీన వర్గాల ప్రజలం దరికీ న్యాయం జరుగుతుందని, పవనన్న ప్రభు త్వంలో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం తలా 10 లక్షల రూపాయల సబ్సిడీ లోన్లు ఇస్తామని, ప్రతిభ కల్గి పరిశ్రమలు స్థాపించి పది మందికి ఉపాధి చూపగల ఎస్సీ ఎస్టీ యువతకు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా తలా 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తా మని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20వ రోజు పవనన్న ప్రజాబాట

**సూళ్లూరుపేట, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట టౌన్‌లో చంద్ర బాబు నాయుడు నగర్‌లో 20వ రోజు పవనన్న ప్రజాబాటను ఉయ్యాల ప్రవీణ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లా డుతూ ఇప్పటి వరకు సుమారు రెండు వేల గడపలకి వెళ్లి పవన్ కళ్యాణ్ సిద్ధాం తాలని, షణ్ముఖ వ్యూహం ద్వారా రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి బయటప డేల పవన్ కళ్యాణ్ పరిపాలన ఉండబో తుందని ప్రజలకి కరపత్రం అందజేయ డం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రజా సమస్యల గురించి తెలుసుకు న్నారు. ముఖ్యంగా నాయుడుపేట మున్సి పాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ చాలా అద్వానం గా ఉందని, దానివల్ల ప్రజలు తరచుగా రోగాల బారినపడుతున్నారని, వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వది లేసింది తెలిపారు. జనసేన పార్టీ అధికా రంలోకి రాగానే పారిశుద్యం పైన దృష్టి పెట్టి డ్రైనేజీ వ్యవస్థని మెరుగుపరిచి ప్రజ లు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటామని ఉయ్యాల ప్రవీణ్ తెలియచేసారు.

## 11వ రోజు జనంతో - జనసేన

**ఆమదాలవలస, (జనస్వరం) :** నియోజ కవర్గంలో 11వ రోజు జనంతో – జన సేన కార్యక్రమం వావం గ్రామంలో నిర్వ హించారు. మండుటెండలో ప్రజలు దీవి నలతో ముగించారు. జనసేన నాయ కులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరావు, సిక్కోలు విక్రమ్ (ఎంపీ టీసీ) ఆధ్వర్యంలో ఆముదాలవలస నియోజకవర్గం, వావం గ్రామంలో ప్రజ లు సమస్యలుపై, పార్టీ సిద్ధాంతాలు అత ను చేసిన సేవా కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లి వావం గ్రామంలో సమ స్యలు (ముఖ్యంగా కాలువలు సమస్యలు) గుర్తించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శ్రీను, రమేష్, మోహన్, జగదీశ్, ప్రసాద్, జైరాం, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేల్ మండలంలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**చిట్వేల్ (జనస్వరం) :** చిట్వేలు మండలం చిరంజీవి యువత అధ్యక్షులు తుపాకుల పెంచలయ్య పురం సురే ష్ ఆధ్వర్యంలో మారుమూల గిరిజన కాలనీ అయిన ఇందిరమ్మ ఎస్టీ కాలనీలో 40 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కాపు సంక్షేమ సేన కడప జిల్లా, అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ మస్తాన్ రాయల్, ఉమ్మడి కడప జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు మాదాసు నరసింహ విచ్చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ రాయల్ మాట్లా డుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేయ డం కోసం తమ వంతుగా ఎల్ల వేళలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని గిరిజనుల చేత కేక్ కటింగ్ చేపించి మిఠాయిలు పంచుకుని ఆనందంగా జరుపుకున్నారు. మాదాసు నరసింహ మాట్లాడుతూ సేవ చేయడానికి అధికారం అవసరం లేదని బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, ఆక్సిజన్ బ్యాంక్ ఇలా చేతల్లో చేసి నిరూపించిన గొప్ప వ్యక్తి చిరంజీవి గారని అన్నారు. అలాగే గిరిజన వాసులు కూడా చిరంజీవి గారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గిరిజను లను గుర్తించి ఇంత దూరం వచ్చి సహాయం అందిం చిన జనసేన పార్టీ నాయకులకు మరియు చిరంజీవి అభిమానులకు గిరిజనులు ధన్యవాదాలు తెలియజే సారు. అలాగే చిట్వేలు చిరంజీవి యువత పట్టణ అధ్య క్షుడు పగడాల శివ ఆధ్వర్యంలో రాజారెడ్డి ఎస్టి కాలనీ లో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు కంచర్ల సుధీర్ రెడ్డి, కదుమూరి నాగరాజా, మాదాసు శివ, మురళీకృష్ణ, కదుమూరి సుబ్రహ్మణ్యం, కొని శెట్టి, చక్రి, నాగిశెట్టి, నాగేంద్ర, చిరంజీవి సువ్వారపు భాను ప్రకాశ్, సువ్వారపు హరిప్రసాద్, తుపాకుల శివ నవీన్ తుపాకుల నాగరాజా, పల్లప్ప పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి నందలూరు మండల కువైట్ జనసైనికులు అండ



**రైల్వే కోడూరు (జనస్వరం) :** ఉమ్మ డి కడప జిల్లా రైల్వే కోడూరు నియో జకవర్గం వైకోట గ్రామపంచాయతీ పరిధిలో ఎద్దులవారి పల్లెకు చెం దిన కౌలురైతు అలం విజయ్ కుమార్ వేసిన పంటలు సరిగ్గా పండక, వేసిన బోరుల్లో సరిగ్గా నీళ్ళు పడక అప్పుల పాలు అయి ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురై రెండు నెలల క్రింద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అప్పుల బాధతో చనిపోయిన 3,000 మంది కౌలు రైతు కుంటుంబాలకు తన కష్టార్జి తం లోనుంచి లక్ష రూపాయలు ఇస్తున్న దానిని స్ఫూర్తిగా తీసుకొని ఆ కుంటుంబానికి తోడుగా ఉం డాలనే ఉద్దేశంతో బ్రతుకు దెరువు కోసం కువైట్‌కు వెళ్ళిన నందలూరు జనసైనికుడు కొట్టే.శ్రీహరి అదే మండలానికి చెందిన కువైట్ లో వున్న జనసైనికులు ఉర్లకుంట శ్రీహరి, మల్లెల హరిష్, పసుపులేటి చిన్న, పసుపులేటి లక్ష్మినారయణ, కొండమీద శివ కృష్ణ రాయల్, యెద్దల నరసింహా, పోలుబోయిన నరసింహా, వినోద్, ఆనందల మల్లి, లంకయ్యగారి సాయి, పుల్లంపేట నరేష్, అప్పన చిరంజీవి, దాసరి రామయ్య, మణి పవర్ స్టార్ దగ్గరకు తీసుకపోవడంతో వాళ్ళు స్పదించి రు.52,500 లు ఇవ్వడం జరిగింది. ఈ డబ్బును చనిపోయిన కౌలు రైతు ఆలం విజయ్ కుమార్, ఆలం లతకి రైల్వే కోడురు, నందలూరు జనసేన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జోగినేని మణి, యెద్దల అనంతరాయల్, ముత్యాల కిషోర్,మాదాసు నరసి ంహ, సాయం శ్రీధర్, తుపాకుల పెంచలయ్య, మంకు వెంకటేశ్, గురివిగారి వాసు, యెద్దల నరసి ంహా, సర్దార్ బాలు, చవాకుల రెడ్డి మణి, సురవరం హరి, సవరం సాయి, శ్రీకరపు ప్రకాష్, నల్లంశెట్టి కిషోర్, మనోజ్, ఆలం నాగభూష ణం, ఆలం మణి, గిరిధర్, కొండేటి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద స్పిన్నింగ్ మిల్లు

**- గుంతకల్లులో మూతపడ్డ ఆసియాలోనే అతిపెద్ద నూలుమిల్లు**
**- తెరవడానికి ప్రభుత్వంపై ఒత్తిడితేవాలని పవన్ కళ్యాణ్ ను కలిసిన గుంతకల్ నియోజకవర్గం జనసేన నాయకులు**



**గుంతకల్లు, (జనస్వరం) :** మొన్న తిరుపతిలో జరిగిన జనవాణి కార్యక్రమంలో అనంత జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ వరుణ్, జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ సూచనలు, సహకారంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి గుంతకల్ స్పిన్నింగ్ మిల్‌ను ఓపెన్ చేయాలని లేదా ఉపాధి అవకాశాల కొరకు గార్మెంట్ హబ్‌గా (ప్రత్యామ్నాయ పరిశ్రమ) అయినా ఏర్పాటయ్యేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యనిర్వా హణ కమిటీ సభ్యుడు ఎస్.కృష్ణ, వెంకటేష్ లు కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తో గుంతకల్ నాయకులు మాట్లాడుతూ గతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్పిన్నింగ్ మిల్లు పునఃప్రారంభం చేయాలని పోరాటాలు చేసాం, మీరు కూడా మాకు మద్దతుగా ప్రత్యక్షంగా స్పిన్నింగ్ మిల్ దగ్గర పబ్లిక్ మీటింగ్‌ని ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అప్పట్లో మీ పోరాటం వల్ల ప్రభుత్వంలో కాస్త కదలిక వచ్చినా కొద్ది రోజులకి గత పాలకు లు, ప్రస్తుత పాలకులు స్పిన్నింగ్ మిల్ అంశం మర్చిపోయి గాడనిద్రలోకి వెళ్లారు. మరలా మీ గళం వినిపించి న్యాయం చేయాలని మనవి చేశారు. మూతపడ్డ నూలు మిల్లు లో కోట్లు విలువ చేసే సామాగ్రి ఉంది వీటికి కాపలా గా 9 మంది వాచ్ మెన్ లు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు వారికి కొన్ని సంవత్సరాలుగా జీతాలు చెల్లించడం లేదు. వారి జీవనం ఎలా సాగించాలో తెలియక మనస్తాపం చెందుతున్నారు. ఇటీవల ఇద్దరు వాచ్ మెన్ లు అనా రోగ్యం బారిన పడి మృతి చెందారు. కనీసం మృతి చెందిన వాచ్మెన్ల కుటుంబా లకు కూడా వేతనాలు చెల్లించక పోవడం దారుణమన్నారు. ఈ మిల్లుకు లిక్విడేటార్‌గా జాయింట్ కలెక్టర్ ఉన్నారు. ఆయన స్పందించి వేతనాలు చెల్లి ంచి ఆదుకునేలా చూడాలని, అలాగే 30 సంవత్సరాలుగా గుంతకల్ పట్టణం లో ఏపీ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్ మూతపడడం ద్వారా అప్పట్లో దాదాపుగా 3,000 మంది జీవన ఉపాధి కోల్పోయారు. కొంతమంది జీవన ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోయారు. ఇప్పుడు గుంతకల్ పట్టణంలో జీవనం సాగించాలంటే ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు చదువుకొన్న యువతీ, యువకులు పెద్ద ఎత్తున మహానగరాలకు వలసలు పోతున్నారు. ఇప్పుడు గుం తకల్ పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి జీవన ఉపాధి కలిగించే స్పిన్నింగ్ మిల్లును పునఃప్రారంభించాలి లేదా ప్రత్యామ్నాయ పరిశ్రమను అయినా ఏర్పాటు చేయాలని, గతంలో మా తరఫున గట్టిగా నిలబడ్డారు మీకు మా కృతజ్ఞతలు, ఇంకొకసారి మా తరఫున ప్రభు త్వంపై పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని నూలు మిల్లు కు చెందిన స్థలం అమ్మకం విషయంలో హౌసింగ్ బోర్డు అధికారులు, మిల్లు అధికారుల మధ్య వివాదం చోటు చేసుకున్న పరిస్థితుల విషయాలు మరియు గత కోర్టు ఆర్డర్‌లు అన్ని డాక్యుమెంట్ రూపంలో జనసేనానికి అందజేశారు. ఈ విషయంపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ త్వరలో వీటన్నిటినీ మరొక్కసారి పరిశీలించి ఆంధ్ర స్పిన్నింగ్ మిల్లు పునర్ ప్రారంభించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా జనసేన పార్టీ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

## జనసేన పార్టీలోకి పలువురు మైనార్టీలు చేరిక



**ధర్మవరం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 26వ వార్డ్ యర్రగుంటకు చెందిన మైనారిటీ, వివిధ కులాలకు సంబంధించి 50 కుటుంబాల వారు చేరడం జరిగింది. దేవిశెట్టి విజయకు మార్, నరగోని నరేష్, షేక్ ముజాహిద్, షేక్ అక్బర్, షేక్ షేక్షావలి, షేక్ అజు మ్, షేక్ సాదిక్, సయ్యద్ షేక్ష, ముహిద్, పెన్నబడి అమర్నాథ్, సాకే పార్తు, కాసే అనిల్ కుమార్, ఆచారి వెంకటేష్, కృష్ణ కాంత్, పలమ్ నేటి కిట్టు, వడ్డే సుబ్బరాజు, బోయ గంగాధర్, ఓం ప్రకాష్, గణేష్ మొదలగున వారు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునిచ్చారు.

### కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలకు ఎంపికైన

## తెలుగు కవులకు అభినందనలు

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** తిరుపతి జిల్లాకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు పల్లిపట్టు నాగరాజు, సిరిసిల్లకు చెందిన పత్తిపాక మోహన్ లు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలకు ఎంపిక కావడం సంతోషదాయకం అని జనసేన పార్టీ అధ్య క్షులు పవన్ కళ్యాణ్ తెలి పారు. వారిరువురికీ నా తరఫున, జనసేన పార్టీ పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. యువ విభాగంలో పురస్కారానికి ఎంపికైన పల్లిపట్టు నాగరాజు రాసిన 'యాలై పూడ్సింది'లో ఆయన రాసిన కవితల్లో ఒకటి చది వాను. నేటి యువత చైతన్యాన్ని, ప్రశ్నించే తత్వాన్ని ఆ అక్షరాలు చూపాయి. బాల సాహిత్య విభాగంలో పురస్కారం పొందిన పత్తిపాక మోహన్ కవితా సంకలనం 'బాలల తాతా బాపూజీ'లో జాతిపిత గురించి భావి పౌరులకు అర్థమయ్యేలా చెప్పడం అభినందించదగ్గ ప్రయత్నం. తెలుగు భాషను తెలుగు వారికి దూరం చేసే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. అమ్మ భాషను కాపాడుకొంటూ భావి తరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన అవసరం మనందరిపై ఉంది. నాగరాజు, మోహన్ లాంటి కవులు చేస్తున్న ప్రయత్నాలకు పురస్కారాలు దక్కడం ముదావహం. ఈ స్ఫూర్తితో నవ కవులు, రచయితల నుంచి మరిన్ని ఉత్తమ రచనలు రావాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు.

## జనసేన పార్టీలోకి చేరిన కొవ్వాడలంక యువత



**కైకలూరు, (జనస్వరం) :** కైకలూరు, మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామానికి చెందిన 50 మంది యువత కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికలు ఇంఛార్జ్ కొల్లి వరప్రసాద్(బాబీ), నల్లగోపుల చలపతి, వీర మహిళ తోట లక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. శుక్రవారం కైకలూరు పట్నంలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయానికి కొవ్వాడలంక యువత పార్టీలో చేరడానికి విచ్చేయగా పార్టీ కండువాలు కప్పి జనసేన నాయకులు యువకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు, ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. అదేవిధంగా కైకలూరు నియోజకవర్గంలో జనసేన నాయకులు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం పట్ల ఆకర్షితులమయ్యామన్నారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల ఇంఛార్జ్ కొల్లి వరప్రసాద్, నల్లగోపుల చలపతి, తోట లక్ష్మి మాట్లాడుతూ కొల్లేరు గ్రామాల నుండి ఇంత పెద్ద ఎత్తున జనసేన పార్టీలోకి చేరడం మంచి శుభ పరిణామం అన్నారు. కొల్లేరు సమస్యల పరిష్కారం పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమవుతుందన్నారు. కైకలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా ముందుకు తీసుకుని వెళ్తామని, అదేవిధంగా రాబోవు ఎన్నికల్లో పార్టీని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ అలాగే నిత్యం ప్రజా సమస్యలపై పోరాడతూ వారి సమస్యల పరిష్కార దిశగా ముందుకెళ్తుమన్నారు. అనంతరం నిస్వార్థ సేవకు నిదర్శనమైన మదర్ తెరిస్సా జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల పార్టీ ఉపాధ్యక్షురాలు సొంటి రాజేశ్వరి, కేశన సంజన, యువ నాయకులు కొటికలపూడి ఈశ్వర్ నాయుడు, ముత్యాల తరుణ్, తోట కార్తీక్ ప్రసాద్, ఘంటసాల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్న నాయకులపై, అధికారులపై కేసులు నమోదు చేయాలి

- **రింగ్‌గా ఏర్పడి నగరంలో అక్రమ నిర్మాణాలపై యదేచ్ఛగా దోచుకుంటున్నారు**
- **42వ డివిజన్లో జరిగిన ఘటన అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థమవుతుంది**
- **మేయర్ భర్త, ఏజెంట్ ల పేర్లు ప్రస్తావన వచ్చింది.**
- **దీనిపై విజయవాడ మున్సిపల్ కమిషనర్ కంప్లైంట్లు పెట్టాలి**




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ తన కార్యాలయంలో మాట్లాడుతూ విజయవాడ నగరంలో కార్పొరేషన్ ఖజానాకి గండి కొడుతూ అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ నాయకులపై, అధికారులపై కేసులు నమోదు చేయాలని విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ ని డిమాండ్ చేశారు. ఏసీబీ వారి దాడులు జరిగిన తర్వాత వారి దగ్గర ఉన్న సమాచారం ఆధారంగా తప్పక కేసులు నమోదు చేయాలని రింగుగా ఏర్పడి కార్పొరేషన్ కు గండి కొడుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిన్న 42 డివిజన్లో జరిగిన ఘటన లో బిల్డింగ్ యజమాని బహిరంగంగానే స్థానిక కార్పొరేటర్ మేయర్ భర్త వారి పీఏ రజిని పేర్లను ప్రస్తావించారని, అధికారులు ఉండగానే అంతా బహిరంగంగా పేర్లు ప్రస్తావిస్తున్నారంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని, చెడ్డి గ్యాంగ్ లాగా విఎంసి లో కూడా ఒక గ్యాంగ్ తయారైందని, రెండు నెలల కిందట హ్యూమన్ రైట్స్ పేరుత అక్రమ నిర్మాణాలు చేయించిన వారిపై కేసులు నమోదు చేశారని ఇందులో ప్రత్యేకంగా భవన యజమానులు పిలిపించే కంప్లైంట్‌లు పెట్టించారని అదే విధంగా నేను కూడా విజయవాడ నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విజయవాడ పోలీస్ కమిషనర్ వారు ప్రత్యేక దృష్టి సారించి వీరిపై కేసులు నమోదు చేసి నగర అభివృద్ధికి దోహద పడలని అభ్యర్థిస్తున్నామని, చిన్నచిన్న చేపల మీద కాకుండా తిమింగలాలపై ప్రత్యేక దృష్టి విజయవాడ నగరం మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించాలని గతంలో జనసేన పార్టీ విజయవాడ తరఫున అక్రమ నిర్మాణాలపై అవినీతి నిరోధశాఖకు, విజిలెన్స్ వారికి కంప్లైంట్ పెట్టామని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, కొండపల్లి బుజ్జి, ఆంజనేయ రెడ్డి కాజా ఒకరింగుగా ఏర్పడ్డారని మరొక రింగుగా మేయర్ భర్త మరొక ప్రైవేట్ బిల్డింగ్ కాంట్రాక్టర్ ఉన్నారన్నారు. తొందర్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే కార్పొరేషన్ ముట్టడి తేదీ ప్రకటిస్తామని తెలియజేశారు.

## టీడీపీ, వైసీపీల నుండి జనసేనలోకి భారీ చేరికలు




**పెందుర్తి, (జనస్వరం) :** విశాఖపట్నం, పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, నరవ పరిసర గ్రామలులో టీడీపీ సీనియర్ నాయకులు, 35 సంవత్సరాల రాజకీయ అనుభవం, వ్యాపారవేత్త, గళ్ళ శ్రీనివాసరావు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ఆధ్వర్యంలో నరవ హైస్కూల్ జంక్షన్ నుండి జరిపోతులపాలెం కాలనీ వరకు సుమారు 500 మందితో భారీ ర్యాలీగా బయలుదేరి జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు వబ్బిన జనార్థన శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజంలో మంచి పేరు ఉన్న వ్యక్తి జనసేన పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం మేము స్వాగతిస్తున్నామని, ఎమ్మెల్యే కార్పొరేటర్ సర్పంచ్ వార్డ్ నెంబర్ గెలుపులో కీలక పాత్ర పోషించి ఎంతో అనుభవము గల వ్యక్తి ఈరోజు జనసేన పార్టీకి రావడానికి శుభపరిణామంగా భావిస్తూ ఇది ఆరంభం మాత్రమే అంతం కాదని మాట్లాడం జరిగింది, గళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, అందర్నీ కలుపుకొని పెందుర్తి నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నానని బదులు ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథి శివశంకర్ మాట్లాడుతూ మనమందరం చాలా జాగ్రత్తగా పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచేలాగా అడుగులు వేయాలని, గల్లా శ్రీనివాసరావు వ్యక్తిత్వం గల వ్యక్తులు జనసేన పార్టీకి చాలా అవసరం అని, మీ యొక్క అనుభవంతో పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి పవన్ కళ్యాణ్ నాయకత్వం బలపరచడంలో కీలకపాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరారు. వైఎస్ఆర్సిపి పార్టీ నుండి చిన్నారావు, శాస్త్రి, అప్పలరాజు, %఑ణూ% పార్టీ నుండి రాడి పెంటరావు, గళ్ళ రాంబాబు, మహిళలు సత్యవతి, రాధమ్మ, జ్యోతితో పాటు యువకులు సుమారు 50 మంది పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పార్వతి శంకర్రావు, కంచిపాటి మధు, శేఖర్, లక్కీ, గోవింద్, వైకుంఠరావు, రవి, కనకరాజు, రామారావు, చైతన్య, సతీష్, జుత్తాడ శీను, తనకాల శీను, వరహాలు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట

**ఏలూరు, (జనస్వరం) :** ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట 22వ రోజు స్థానిక ఏలూరు నియోజవర్గంలో ఉన్న న్యూ ఫిష్ మార్కెట్లో ప్రారంభమైంది. వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులు గురి అవుతున్నారని ఇక్కడున్నా వ్యాపారస్తులు వ్యాపారం చాలా దీనస్థితిలో ఉన్నాయని ప్రభుత్వం వారిని పట్టించుకోవట్లేదు అని స్థానిక వ్యాపారస్తులు జనసేనపార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. న్యూ ఫిష్ మార్కెట్లో నిర్మాణం చేసిన దుకాణాల్లో మధ్యలో సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే వ్యాపారస్తులు బయట నుంచి వచ్చి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులకు వ్యాపారాన్ని సజావుగా సాగినవకుండా చేస్తున్నారని చాలా ఇబ్బందులకి గురవుతున్నామని చెప్పి తెలియజేస్తున్నారు. వ్యాపారస్తుల కష్టాలు తీర్చట్లేదు గానీ ఆశీల రూపంలో వాళ్ళు జేబులు గుల్ల చేస్తున్నారని చెప్పి అప్పలనాయుడు ఈ సందర్భంగా తెలియజేశారు. సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రతిరోజు ఆశీల రూపంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు వేల వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని వాళ్ళకి ఇబ్బందులు ఉన్నాయని తెలియజేసిన కూడా పట్టించుకోక పోవడం శోచనీయమని అప్పలనాయుడు తెలియజేశారు. ఇకనైనా ఏలూరు నగర మున్సిపాలిటీ మేయర్, ఆళ్ల నాని ఈ సమస్యలుపై స్పందించాలని జనసేనపార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని హెచ్చరించారు. అనంతరం జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి రెడ్డి అప్పల నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు 30 మంది ఇతర పార్టీల నుండి కార్యకర్తలు రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదుగా కండువాలు కప్పుకున్నారు.



## పొదిలి గోపిని చంపిన హంతకులను అరెస్టు చేయాలి

### చీమకుర్తి జనసేన నాయకులు

**ఒంగోలు, (జనస్వరం) :** చీమకుర్తి మండలంలోని కూనం నేనివారి పాలెంలో మే 14 - 2022 తేదీన ఆంజనేయ స్వామి తిరునాళ్ళ రోజు మిస్సైన పొదిలి గోపీ(19)సం !! 2 నెలలు తర్వాత శవమై తేలిన విషయం విధితమే. అయితే మృతుడు గోపీ గజ ఈతగాడని, ఇది ముమ్మాటికీ హత్యేనని జనసేన నేతలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. కాగా గోపి మృతి చెంది ఇన్ని రోజులు గడుస్తున్నా, పోస్టుమార్టం రిపోర్ట్ లు కూడా ఇవ్వకుండా పోలీసులు ఈ కేసుని తప్పుదారి పట్టిస్తున్నారు అని శుక్రవారం కేవీ పాలెం నుంచి ఒంగోలు కలెక్టరేట్ వరకు పాదయాత్ర మొదలుపెట్టారు. ఈ పాదయాత్రకి చీమకుర్తి మండల జనసేన పార్టీ మద్దతు తెలపగా స్థానిక కేవీ పాలెం బైపాస్ దగ్గర నుంచి అయ్యప్ప స్వామి గుడి వరకు పాదయాత్రలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పల్లపు ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గోపి మృతి పట్ల ఇంతా నిర్లక్ష్యంగా పోలీస్ లు వ్యవహరించడం తగదు అని హెచ్చరించారు. అగ్రకులాలకు చెందిన వ్యక్తి మృతి చెందితే ఇంత నిర్లక్ష్యంగానే పోలీసులు వ్యవహరిస్తారా అన్ని ప్రశ్నించారు. గోపికి న్యాయం జరిగే వరకూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్ లో ప్రజా సంఘ నాయకులు, జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ గోపి హత్యకు గల కారణాలను వెలికి తీయాలి, సీబీసీఐడీ చేత ఎంక్వయిరీ చేయించాలి, హంతకులను పట్టుకొని శిక్షించాలి. పోలీసులు గోపి కేసు పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం చూపిస్తున్నారని రోడ్లపై బైఠాయించి డిమాండ్ చేశారు.

బాధితుడు గోపి తల్లి నాగమణి, మాల్యాద్రి, రజిక వృత్తిదారుల సంఘం జిల్లా కార్య దర్శి కొండయ్య, కోటేశ్వరరావు, రవణమ్మ, బీసీ సంక్షేమ సంఘం దోమల పుల్లయ్య, కెవిపిఎస్ నాయ కులు రామారావు, ప్రజా మార్చ మండలి సురేష్, పార్టీ మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్, నాయకులు ముత్యాల సురేష్, సుంకర మురళి, వెన్నుకోట కృష్ణ,ధర్నాసి చందు, కణాల మారుతి, మహేష్, శామ్యూల్, ఎస్.కె సాదిక్, పల్లపు పూర్ణ, చల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముసాఫిర్ ఖానా పై అవినీతి డేగలు

**- సీఎం తక్షణమే స్పందించాలి**
**- పంజా సెంటర్ లో ఉన్న ముసాఫిర్ ఖానా పై వెల్లంపల్లి అవినీతి డేగలు వాలిపోయా వక్ఫ్ యాక్ట్ కు తూట్లు పొడుస్తున్నారు**
**- అమ్మవారి ఆలయాన్ని దోచుకున్న విధంగానే ముసాఫిర్ ఖానా దోచుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.**
**- వెల్లంపల్లి అనుచరులకు కళ్ళు మూసుకొని సహకరిస్తున్న వక్ఫ్ సీఈఓ, చైర్మన్**
**- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ**



**విజయవాడ, (జనస్వరం) :** ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన పంజా సెంటర్లోని ముసాఫిర్ ఖానా పై పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అవినీతి డేగలు వాలి వక్ఫ్ యాక్ట్ కు తూట్లు పొడుస్తూ ముసాఫిర్ ఖానా లోని షాపులను, టెంట్ హౌస్, లైటింగ్ ,డెకరేషన్ కాంట్రాక్ట్ లను వక్ఫ్ యాక్ట్ 2014, 2020 నిబంధనలను వ్యతిరేకంగా లక్షల రూపాయలును లబ్ధిగా పొంది టెండర్లను ఆహ్వానించకుండా నామినేషన్ పద్ధతి ద్వారా అక్రమంగా కట్టబెట్టాలనే వారి ప్రయత్నాలకు వక్ఫ్ బోర్డ్ చైర్మన్, సీఈఓ గుడ్డిగా అడ్డదారిలో వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రయత్నాలకు సహకరిస్తున్నారనే మాటలు బయట వినిపిస్తున్నాయి. వక్ఫ్ బోర్డ్ చైర్మన్, సీఈవో వక్ఫ్ యాక్ట్ ప్రకారం మాత్రమే ముసాఫిర్ ఖానా టెండర్లను ఆహ్వానించాలని, 3000 రూపాయల నెలసరి అద్దె దాటిన వక్ఫ్ ఆస్తుల లీజు విషయంలో వక్ఫ్ యాక్ట్ నియమా నిబంధన లను కచ్చితంగా పాటించాలని, టెండర్స్‌ను ఆన్లైన్, సీల్డ్, ఓపెన్ విధానంలోనే ప్రకటించాలన్నారు. ఒకటి కన్నా ఎక్కువ టెండర్లు రాని యెడల మరల ప్రకటన జారీ చేయాలని ప్రకటనలు జాతీయ రాష్ట్ర స్థాని క పత్రికలో కచ్చితంగా ప్రచురించాలని, నిబంధనలను పాటించే విధంగా తమరు తప్పక చర్యలు తీసుకోవాలని లేని ఎడల ఈ సమస్యపై ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## పొదిలి గోపిని చంపిన హంతకులను అరెస్టు చేయాలి

**పొదిలి (జనస్వరం) :** చీమకుర్తి మండలంలోని కూనం నేనివారిపాలెంలో మే 14 – 2022 తేదీన ఆంజనేయ స్వామి తిరునాళ్ళ రోజు మిస్సైన పొదిలి గోపీ(19)సం 2 నెలలు తర్వాత శవమై తేలిన విషయం విధితమే. అయితే మృతుడు గోపీ గజ ఈతగాడని, ఇది ముమ్మాటికీ హత్యేనని జనసేన నేతలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. కాగా గోపి మృతి చెంది ఇన్ని రోజులు గడుస్తున్నా, పోస్టుమార్టం రిపోర్ట్ లు కూడా ఇవ్వకుండా పోలీసులు ఈ కేసుని తప్పుదారి పట్టిస్తున్నారు అని. శుక్రవారం కేవీ పాలెం నుంచి ఒంగోలు కలెక్టరేట్ వరకు పాదయాత్ర మొదలుపెట్టారు. ఈ పాదయాత్రకి చీమకుర్తి మండల జనసేన పార్టీ మద్దతు తెలపగా స్థానిక కేవీ పాలెం బైపాస్ దగ్గర నుంచి అయ్యప్ప స్వామి గుడి వరకు పాదయాత్రలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పల్లపు ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గోపి మృతి పట్ల ఇంతా నిర్లక్ష్యంగా పోలీస్ లు వ్యవహరించడం తగదు అని హెచ్చరించారు. అగ్రకులాలకు చెందిన వ్యక్తి మృతి చెందితే ఇంత నిర్లక్ష్యంగానే పోలీసులు వ్యవహరిస్తారా అన్ని ప్రశ్నించారు. గోపికి న్యాయం జరిగే వరకూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్ లో ప్రజా సంఘ నాయకులు, జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ గోపి హత్యకు గల కారణాలను వెలికి తీయాలి, సీబీసీఐడీ చేత ఎంక్వయిరీ చేయించాలి, హంతకులను పట్టుకొని శిక్షించాలి ,పోలీసులు గోపి కేసు పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు అని రోడ్లపై బైఠాయించి డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ లోని అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు పూలే విగ్రహానికి పోలీసులు కళ్ళు తెరిపించి బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలి అని విగ్రహానికి అర్జీ కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడు గోపి తల్లి నాగమణి, మాల్యాద్రి,రజిక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కొండయ్య, కోటేశ్వరరావు, రవణమ్మ, బీసీ సంక్షేమ సంఘం దోమల పుల్లయ్య, కెవిపిఎస్ నాయకులు రామారావు, ప్రజా మార్పుమండలి సురేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్, నాయకులు ముత్యాల సురేష్, సుంకర మురళి, వెన్నుకోట కృష్ణ,ధర్నాసి చందు, కణాల మారుతి, మహేష్,శామ్యూల్, ఎస్.కె సాదిక్, పల్లపు పూర్ణ,చల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండపేటలో మెగా రక్తదాన శిబిరం

**విజయవంతం చేయాలని వేగుళ్ళ లీలాకృష్ణ పిలుపు**

**కపిలేశ్వపురం, (జనస్వరం) :** సెప్టెంబర్ 2వ తేదీన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మండపేటలో పెద్ద ఎత్తున మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వల్లూరు గ్రామంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధినేత పుట్టినరోజున మండపేట పట్టణంలో కాపు కళ్యాణ మండపం నందు నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరంలో జనసైనికులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేయవలసినదిగా లీలాకృష్ణ కోరారు. ఆరోజు ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అయ్యే రక్తదాన శిబిరం సాయంత్రం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**వినాయకచవితికి నిబంధనలా??**

హిందువులు మనోభావాలు దెబ్బతీయడం సబబు కాదు.. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడుకి హిందువులు విశ్వాసంతో తొలి పూజ చేస్తారని, అటువంటి హిందువులు మనోభావాలు దెబ్బతినేలా గణపతి ఉత్సవాలుకు వైసీపీ ప్రభుత్వం పలు నిబంధనలు పెట్టడం శోచనీయమని లీలాకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు, మండపేట మండల అధ్యక్షులు కుంచె ప్రసాద్, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు తుట్టుపు నాగరాజు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు మామిడాల మనోకృష్ణ, చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు కొంతం నాగేంద్ర ప్రసాద్, వల్లూరు సర్పంచ్ దాసి ఈశ్వర రావు, వల్లూరి సత్య ప్రసాద్, చెల్లూరు ఎంపీటీసీ గొల్లపల్లి వెంకటరమణ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరికలు



**రాజాం (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి రాజాం టౌన్ కు చెందిన పలువురు యువకులు రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో యు.పి. రాజు సమక్షంలో చేరడం జరిగింది. వారికి జనసేన వీరమహిళ ఎమ్.కుమారి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. నాయకులు యు.పి.రాజు పార్టీలో చేరిన వారికి పార్టీ సిద్ధాంతాలు మ్యానిఫెస్టో వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ అభ్యర్థి సామంతుల రమేష్, దుర్గారావు, హరిబాబు, సంతోష్ తదితరలు పాల్గొన్నారు.

## గుంతకల్లులో ప్రభుత్వ పాఠశాలను సందర్శన

**గుంతకల్ (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్వర్యంలో ఈ రోజు గుంతకల్లు టౌన్ ఎస్‌జేపీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి స్థానికంగా ఉండే సమస్యలను విద్యార్థుల ద్వారా తెలుసుకొని సమస్యల గురించి పాఠశాల యాజమాన్యంతో, విద్యార్థులతో అమ్మవడి, జేవీకే కిట్స్, మిడ్ డే మిల్, మొదలైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్, హెన్రీ పాల్ భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ ఎస్కేయూ ఇంఛార్జి, విజయ్ కుమార్, మారుతి, బోయ విరేష్, ఆర్ సీ సురేష్, మహేష్, మణికంఠ, అరవింద్, సాయి తేజ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో ఘనంగా జనసేనాని జన్మదిన వారోత్సవాలు

**నిద్రపోతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను తట్టిలేపడమే పారిశుధ్య కార్యక్రమ ఉద్దేశ్యం**

**విజయనగరం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వారోత్సవాలు విజయనగరంలో జనసేన పార్టీ మరియు విజయనగరం జిల్లా చిరంజీవి యువత సంయుక్త ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కాంటోన్మెంట్ గణేష్ కోవెల రోడ్డు, ముస్లీమ్ వీధుల్లో కాలువలు శుభ్రపరచి, కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు హాజరై, ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా పారిశుధ్య కార్యక్రమం చేయడం, నిద్రపోతున్న విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను తట్టిలేపడమేనని, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తీయట్లేదని,బ్లీచింగ్ వేయట్లేదని, కాలువల్లో పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయని, చెత్త పన్ను కట్టకపోతే చెత్తను ఇంట్లో వేస్తూ దిగజారిన అధికారులు, వీధుల్లోను, కాలువల్లో ఉన్న పందులను, కుక్కలను అధికారుల ఇళ్లల్లో కట్టాలి అని మండిపడ్డారు. ఇకనైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కలెక్టరేట్ కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతంతో పాటు నగరమంతా ప్రజలకు రోగాల బారినపడకుండా కాలువలు శుభ్రపరచి ఈ విజయనగరాన్ని ఆరోగ్యనగరంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవసంఘం అధ్యక్షులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, జిల్లా చిరంజీవి యువత కార్యదర్శి, జనసేన నాయకులు పిడుగు సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్. మురళీమోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శీర కుమార్, నాయకులు పత్రి సాయికుమార్, అప్పన్న, సూరిబాబు, ఎర్రబాబు, రాజు, రాజేష్, శ్రీను పాల్గొన్నారు.



## వినాయక మండపాలకు అనుమతులను ఇవ్వాలి

**ఆచంట (జనస్వరం) :** యువత అంతా అందంగా కలిసి వినాయక మండపాలు ఏర్పాటు చేసుకుంటుంటే వాటి పర్మిషన్ పేరుతో వైఎస్సార్ ప్రభుత్వం అనేక ఆంక్షలు విధుస్తూ, చలానాల పేరుతో డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని, వినాయక చవితి కేవలం ఒక మతానికి చెందిన పండుగ మాత్రమే కాదన్నారు. వినాయక ఉత్సవాల్లో అన్ని వర్గాలకు చెందిన యువత స్వచ్ఛందం గా పాల్గొని సంబరాలు చేసుకుంటారని, కాబట్టి వినాయక మండపాలకు అనుమతుల పేరుతో ఆంక్షలు విధించి అడ్డుకోవాలాను కోవడం బాధాకమని, కాబట్టి వినాయక మండపాలు ఏర్పాటు అడ్డుకోవడం యువత సంతోషన్ని అడ్డుకోవడమే అవుతుందని అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే వినా యక మండపాలకు బేషారుతుగా పర్మిషన్ ఇవ్వాలని జనసేనపార్టీ ఉమ్మడి పగో జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ డిమాండ్ చేసా రు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కడిమి ఉమామహేశ్వరస్వామి, ఏడిద తేజా విగ్నేష్, పంపన శ్రీనివాస్, కడిమి శ్రీనివాస్, ఇర్రింకి శ్రీనివాస్, ఏడిద బాలు, కాసు రుద్రమణి



జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl